తహసీల్దార్‌కు సన్మానం
నవతెలంగాణ-హుజూర్‌నగర్



పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన హుజూర్‌నగర్ తహసీల్దార్ మందడి నాగార్జునరెడ్డికి శనివారం సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీ నాయకులు పలువురు మాట్లా డుతూ ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ జాయింట్ సెక్రెటరీ ఎండీ.అజీజ్ పాషా, మాజీ జెడ్పీటీసీ గల్లా వెంకటేశ్వర్లు, జక్కుల మల్లయ్య, కోలా మట్టయ్య లచ్చిమల్ల నాగేశ్వరరావు, పోతుల జ్ఞానయ్య, రాము తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు సన్మానం
నవతెలంగాణ-మోత్కూరు



మోత్కూరు నూతన తహసీల్దార్‌ను బాధ్యతలు చేపట్టిన డి.రాంప్రసాద్‌ను శనివారం రెడ్‌క్రాస్ మోత్కూరు శాఖ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ జి.లక్ష్మీనర్సింహారెడ్డి, మండల అధ్యక్షుడు ఓ.సత్యనాథ్, మెట్టు మంగేష్, బుస్స రవి, భాస్కరాచారి, పి.ప్రవీణ్‌కుమార్, ఎండి. అహ్మద్, బి.మధు తదితరులు పాల్గొన్నారు.

కాలుష్య కారకపరిశ్రమలపై సమగ్ర విచారణ జరపాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎమ్‌డి.జహంగీర్

నవతెలంగాణ-చౌటుప్పల్

జిల్లాలో ప్రధానంగా చౌటుప్పల్, పోచంపల్లి, బీబీనగర్, భువనగిరి, బొమ్మలరామారం మండలాల్లో ఎక్కువ భాగం జల, వాయు కాలుష్యానికి గురవుతున్నాయని, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సమగ్ర విచారణ జరిపి అలాంటి పరిశ్రమలపై ఎలాంటి చర్యలు తీసుకున్నారో బహిరంగ ప్రకటన చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎమ్‌డి.జహంగీర్ డిమాండ్‌చేశారు. శనివారం చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని కందాల రంగారెడ్డి స్మారక భవనంలో బత్తుల దాసు అధ్యక్షతన మున్సిపల్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కాలుష్య కారక పరిశ్రమల వల్ల ప్రజల ఆరోగ్యం పూర్తిగా దెబ్బతిని ఆరోగ్య ప్రమాణాలు నశిస్తున్నా ప్రభుత్వం ఏ మాత్రం పట్టించుకునే స్థితిలో లేదన్నారు. ప్రజల జీవితాలను హరిస్తున్న కంపెనీలపై ఎందుకు అలసత్వం వహిస్తుందో ప్రజలకు వివరించాలని డిమాండ్‌చేశారు. ప్రజలు ఆందోళన చేసినా కేవలం పై చర్యలకు మాత్రమే అధికారులు పాల్పడుతున్నారని తెలిపారు. దశాబ్దం తర్వాత కాలుష్యం పెరిగి ఈ ప్రాంతాలు నిర్మానుష్యంగా మారే ప్రమాదం ఉందన్నారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మేల్కొని ప్రజల ప్రాణాలను దృష్టిలో పెట్టుకొని, అలాంటి పరిశ్రమలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్‌చేశారు. లేనియెడల ప్రజలే ప్రభుత్వాలకు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఈ నేపథ్యంలో కాలుష్య కారక పరిశ్రమలను తొలగించాలని ఈ నెల 21న జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే ధర్నాకు ప్రజలు, యువకులు, విద్యార్థులు, కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో పార్టీ మున్సిపల్ కార్యదర్శి బండారు



నర్సింహా, జిల్లాకమిటీ సభ్యులు ఎమ్‌డి.పాషా, అవ్వారు రామేశ్వరి, నాయకులు గోశిక స్వామి, కరుణాకర్, చీకూరి ఈదయ్య, బొడ్డు అంజిరెడ్డి, భావండ్లపల్లి స్వామి, ఎర్ర ఊషయ్య, సప్పిడి శ్రీనివాస్‌రెడ్డి, బొమ్మకంటి కృష్ణ, చిలివేరు జంగయ్య, మొగుదాల రాములు, బొడ్డు రాజు పాల్గొన్నారు.

జీపీ కార్మికుల సమస్యలపై అసెంబ్లీలో చర్చించాలి

- ప్రభుత్వం మొండివైఖరి వీడకపోతే సమ్మె మరింత ఉధృతం
- రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి

నవతెలంగాణ-నిడమనూరు

తెలంగాణ ప్రభుత్వం గ్రామ పంచాయతీ కార్మికులను వెంటనే పర్మినెంట్ చేయాలని, ఆలోపు పీఆర్సీ జీవో 60 ప్రకారం 19 వేల కనీస వేతనం అమలు చేయాలని, సమ్మె చేస్తున్న కార్మికుల పట్ల ప్రభుత్వం మొండి వైఖరి విడనాడాలని సమస్యలపై అసెంబ్లీలో చర్చించి పరిష్కారానికి ముందుకు రాకపోతే పోరాటం మరింత ఉధృతం చేస్తామని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి, జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) నాగార్జున సాగర్ నియోజక వర్గస్థాయి కార్మిక శిక్షణ తరగతులు శనివారం మండల కేంద్రంలోని బాలాజీ ఫంక్షన్ హాల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ నిడమనూరు మండల అధ్యక్షులు బొమ్మ కోటేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించిన ప్రారంభ సభలో వారు మాట్లాడారు. గ్రామపంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మె సమస్యలు పరిష్కరించకుండా పోటీ కార్మికులను పెట్టి నిర్బంధం ద్వారా సమ్మెను అనచాలని చూస్తే మరింత ఉధృతమవుతుందని హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్రంలో గ్రామపంచాయతీ కార్మికులకు వెంటనే కనీస వేతనం19 వేలు అమలు చేయాలని, కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని, ప్రమాదకరమైన మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలని కారోబార్ బిల్ కలెక్టర్ లను సహాయ కార్యదర్శి గా నిర్మించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్మిక సమస్యలు పరిష్కరించకుండా అధికారులు అదిరించి బెదిరించి సమ్మెను విచ్ఛిన్నం చేయాలని చూస్తే ప్రభుత్వానికి తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు. ప్రభుత్వానికి కార్మికుల మీద ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న జేఏసీ రాష్ట్ర నాయకత్వంతో చర్చలు జరిపి పంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. 31 రోజులుగా సమ్మె చేస్తున్న కార్మికుల పట్ల ప్రభుత్వం ఇదే ధోరణి కొనసాగిస్తే అత్యవసర సేవలు, మంచినీళ్లు, వీధిలైట్ల నిర్వహణను నిలిపివేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీను, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు అవుతా సైదయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కందుకూరి కోటేష్, ఆకారపు నరేష్, కుంచెం శేఖర్, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు కూనపురి సత్యనారాయణ, అరవ పుల్లయ్య, మేదరి వెంకటమ్మ, పూర విజయ్, సుధాకర్, మీరావత్ రమేష్, గ్రామ పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.





డ్రెయిన్ పనులకు శంకుస్థాపన
నవతెలంగాణ-హుజూర్‌నగర్

పట్టణంలోని 14వ వార్డులో మూడు లక్షల 50 వేల రూపాయలతో నూతనంగా నిర్మిస్తున్న సీసీ డ్రెన్ పనులకు హుజూర్‌నగర్ మున్సిపల్ చైర్మెన్ గెల్లి రవి అర్చన, వార్డ్ కౌన్సిలర్ ఇందిరాల త్రివేణితో కలిసి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పట్టణంలోని అన్ని వార్డుల అభివృద్ధిధ్యేయంగా పనిచేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గెల్లి రవి, ఎడ్ల విజయ్, కోలపూడి చంటి, రజిత, కాంతయ్య, యోహన్ తదితరులు పాల్గొన్నారు.



అంచెలంచెలుగా పనులు పూర్తి

- మున్సిపల్ కమిషనర్ కేవీ.రమణాచారి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

నల్లగొండ పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి పనులు అంచేలంచలుగా త్వరలో పూర్తికానున్నాయని మున్సిపల్ కమిషన్ డాక్టర్ కేవీ.రమణాచారి తెలిపారు. శనివారం వార్డు వాచ్ కార్యక్రమంలో భాగంగా నల్లగొండ పట్టణంలోని వార్డ్ నెంబర్ 1, 2లో పర్యటించారు. చిన్నపాటి వర్షానికి నీటితో జామ్ అవుతున్నాయని, నేషనల్ హైవే వాళ్ళ ఆధ్వర్యంలో సంబంధించిన డ్రైన్ పనులు త్వరలోనే పూర్తవుతాయని పేర్కొన్నారు. పనులు పూర్తికాగానే రోడ్డు నిర్మాణం చేపడతామన్నారు. వార్డులలో డ్రైయినేజీల పనులకు సుమారు నాలుగు లక్షల రూపాయల వరకు మంజూరు చేసినట్లు తెలిపారు. జేసీబీలతో అపరిశుభ్ర ప్రాంతాలను శుభ్రం చేయాలని సిబ్బందికి సూచించారు. వార్డు 1 లో మంచి నీటి సప్లై ప్రారంభమైందని తెలిపారు. చెత్త ఎక్కడపడితే అక్కడ వేస్తే జరిమానా విధిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పబ్లిక్ హెల్త్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సత్యనారాయణ, మున్సిపాలిటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రాములు, నేషనల్ హైవే ఇంజనీర్ మురళి, మున్సిపాలిటీ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెంకన్న మున్సిపాలిటీ అసిస్టెంట్ ఇంజనీర్ దిలీప్ రవీందర్, పబ్లిక్ హెల్త్ ఇంజనీర్ నాగదుర్గ ప్రసాద్ మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేసిన అదనపు కలెక్టర్
నవతెలంగాణ-నూతనకల్

మండలపరిధిలోని ఎర్రపహాడ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, అంగన్వాడీ పాఠశాలలను అదనపు కలెక్టర్ వెంకట్‌రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు.అంగన్వాడీ కేంద్రంలోని హాజరు పట్టిని పరిశీలించి,అక్కడ ఉన్న చిన్నారులు, బాలింతలు, విద్యార్థులు విద్యార్థులతో మాట్లాడారు.గుడ్లు, పాలు, చిన్నారులకు బాలింతలకు, అందిస్తున్నారా అని వివరాలు అడిగి తెలుసుకున్నారు. అంగన్వాడీలు విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠినచర్యలు తప్పవని హెచ్చరించారు ఉన్నత పాఠశాలలోని తరగతి గది, వంటగది, పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సిబ్బందికి సూచించారు అనంతరం గ్రామ పంచాయితీ పారిశుద్ధ్య కార్మికులు అదనపు కలెక్టర్లకు తమ సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం అంద జేశారు.ఆయన వెంట పాఠశాల హెడ్మాస్టర్ ఉపేందర్‌రెడ్డి, సర్పంచ్ సత్యనారాయణ, ఎంపీటీసీ రజిత, ఆర్ఐ సుప్రజ, అంగన్వాడీ టీచర్లు, పంచాయతీ కార్యదర్శి సత్యవతి, వీఆర్ఏ ఉన్నారు.

నీటి విడుదలపై స్పష్టమైన ప్రకటన చేయాలి
నవతెలంగాణ-చిలుకూరు

సాగర్ నీటి విడుదలపై ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు నారసాని వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం మండలంలోని బేతవోలు గ్రామంలో విలేకరులతో మాట్లాడుతూ వాతావరణం అనుకూలించక వర్షాలు సమృద్ధిగా పడకపోవడంతో సాగర్ ఎడమ కాలవ క్రింద రైతులు లబోదిబోమని మొత్తుకుంటున్నారు. రైతులు అప్పులు తెచ్చి విత్తనాలు కొనక్కొచ్చి నారు పోయడంతో నారు ముదిరి పనికి రాకుండా పోతుందని, నీటివిడుదలపై స్పష్టమైన ప్రకటన చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు వేనేపల్లి వెంకటేశ్వరరావు, మండల కార్యదర్శి నాగాటి రాములు, పిల్లి వీరమల్లు, రైతులు పాల్గొన్నారు.

నిధులు మంజూరు చేయాలని వినతి

- నవతెలంగాణ వార్తకు స్పందించిన ప్రభుత్వ విప్ సునీత

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు నియోజకవర్గంలోని ఆలేరు మున్సిపాలిటీ అభివృద్ధి కోసం రూ.300 కోట్లు మంజూరు చేయాలని కోరుతూ నవతెలంగాణ దినపత్రికలో వచ్చిన కథనానికి రాష్ట్ర ప్రభుత్వవిప్, ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి స్పందించారు.శనివారం జరిగిన అసెంబ్లీ సమావేశాలలో సభాముఖంగా పురపాలక ఐటీ శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావును ప్రత్యేకంగా కలిశారు.ఆలేరు, యాదగిరిగుట్ట మున్సిపాలిటీల అభివృద్ధి కోసం పెద్దఎత్తున నిధులు కావాలని, మంజూరు చేయాలని కోరారు. ఆలేరు, యాదగిరిగుట్ట మున్సిపాలిటీల అభివృద్ధి పనుల కొరకు అధిక నిధులు మంజూరు చేయాలని, ఆలేరు రెవెన్యూ డివిజన్ వెంటనే ప్రకటించాలని కోరుతూ మంత్రి కేటీఆర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు.ఇటీవల నవతెలంగాణ దినపత్రికలో ఆలేరు పట్టణ అభివృద్ధికి 300 కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేయాలని, ఆలేరు రెవెన్యూ డివిజన్ వెంటనే ఏర్పాటు చేయాలని, యువతకు ఉపాధి అవకాశాలు పెంపొందించాలని, పురపాలక సంఘం ఏర్పడినప్పటికీ ,అభి వృద్ధిలో వెనుకబాటుకు గురవుతుందని, ఆలేరు రైల్వే గేట్ అండర్ పాస్ నిర్మాణ పనులు నతనడకన సాగుతున్నాయని, 40 ఏండ్ల కింద ఆలేరు తాలూకాగా జనంతో కలకలలాడుతూ గొప్పగా ఒక వెలుగు వెలిగిన ఆలేరు, వెనుకబాటు గురవైందని విద్య , వైద్యం మెరుగుపరచాలని, తెలంగాణలో వెనకబాటుకు గురైందని వార్తా కథనం ప్రచురించిన సంగతి పాఠకులకు తెలిసిందే .


డ్రైవింగ్ లైసెన్సుల కోసం బారులు తీరినజనం

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

- ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎల్.మూర్తి

నవతెలంగాణ-భువనగిరి



రాష్ట్రంలో ఉన్న విద్యారంగ సమస్యలు పరిష్కారించాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు మూర్తి డిమాండ్ చేశారు. శనివారం భువనగిరి జిల్లా కేంద్రంలోని శ్రీ చైతన్య కళాశాల ఆవరణలో సంక్షేమ హాస్టల్‌లో సంరక్షణ ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణకై జరిగే సమరభేరి సైకిల్ యాత్ర ప్రారంభసభను నిర్వహించారు.ఈ యాత్ర ఐదు నుంచి పది వరకు కొనసాగుతుందని వారన్నారు.ఈ సందర్భంగా అతిథిగా విచ్చేసిన మూర్తి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ విద్యా రోజురోజుకు నిర్లక్ష్యానికి గురవుతుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో సరైన ఉపాధ్యాయులు లేక పేద విద్యార్థులు చదువుకు దూరమవుతున్నారని తెలిపారు.విద్యార్థులకు నాణ్యమైన చదువు అందాలని గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేస్తే నేటికీ అద్దె భవనాలు కొనసాగుతూ వారి చదువు అస్తవ్యస్తంగా మారిందన్నారు.సంక్షేమ హాస్టల్లో పరిస్థితి దయనీయమైన పరిస్థితిలో ఉందన్నారు.అద్దె భవనాలలో కొనసాగుతూ కాలం వెళ్లదీస్తున్నారని తెలిపారు.అదేవిధంగా మెస్ ,కాస్మోటిక్‌చార్జీలు పెరిగిన ధరలకనుగుణంగా పెంచకుండా ప్రభుత్వం కాలం వెళ్లదీస్తుందన్నారు. కళాశాలలో చదివే విద్యార్థులకు ఇప్పటివరకు సకాలంలో స్కాలర్‌షిప్ అందక చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రభుత్వ పాఠశాలలో కనీస సౌకర్యాలు లేకుండా విద్యాభ్యాసం కొనసాగుతున్నదన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర కమిటీ సభ్యురాలు మేడబోయిన మమత, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బుర్రు అనిల్, వనం రాజు, ఎస్ఎఫ్ఐ యాత్ర టీం సభ్యులు చింతల శివ, లావుడ్యా రాజు, వేముల నాగరాజు, ఈర్ల రాహుల్, మేకల జలంధర్, బుగ్గ ఉదయ్, పుట్ట ఉదయ్, పెరిక రాజేష్, వంశీ సాయి, నాగారం శివ పాల్గొన్నారు.

రక్తదానం చేసి ప్రాణాలు కాపాడండి
నవతెలంగాణ-మఠంపల్లి



రక్తదానంచేసి ప్రాణాలు కాపాడాలని నాగార్జున సిమెంట్స్ పరిశ్రమ సీనియర్ ప్రెసిడెంట్ ఎస్.చక్రధర్ అన్నారు. శనివారం పరిశ్రమంలోని కలిదిండి రామచంద్రరాజు మెమోరియల్ ఆసుపత్రిలో రెడ్ క్రాస్ సొసైటీ వారు సంయుక్తంగా నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని పరిశ్రమ డిజీఎం బోర్డ్స్ పివి రమణ కుమార్ ప్రారంభించారు. ఈ శిబిరంలో 110 మంది నుంచి 110 యూనిట్ల రక్తాన్ని సేకరించారు. ఈ విషయమై పరిశ్రమ డాక్టర్ శ్రీహరిరావు మాట్లాడుతూ 2003 నుండి రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. నేటికీ 1500 యూనిట్ల రక్తాన్ని సేకరించి నల్లగొండ ప్రభుత్వ ఆసుపత్రికి, రెడ్ క్రాస్, సూర్యాపేట ప్రభుత్వ వైద్యశాలకు అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమ డీజీఎం సతీష్ కుమార్, సీనియర్ హెచ్ ఆర్ డీజీఎం దస్తగిరిరెడ్డి, యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు కేశవరాజు, తూమాటి శ్రీనివాసాచార్యులు, శ్రీనివాసరాజు, సూర్యాపేట ప్రభుత్వ ఆస్పటల్ బ్లడ్ బ్యాంకు అధికారులు ఉషశ్రీ, అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

క్విట్ ఇండియా ఉద్యమస్ఫూర్తితో దేశాన్ని కాపాడుకుందాం

- 9,10వ తేదీల్లో ధర్నాలను విజయవంతం చేయండి
- సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

కేంద్ర కార్మిక విధానాలను ప్రతిఘటించి క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో భారతదేశ స్వాతంత్రాన్ని కాపాడుకుందామని ఆగస్టు 9, 10 తేదీలలో కలెక్టరేట్, ఆర్డీఓ కార్యాలయం ముందు ధర్నాలను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య పిలుపునిచ్చారు. శనివారం సీఐటీయూ నల్లగొండ పట్టణ సమన్వయ కమిటీ సమావేశం సుందరయ్య భవన్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా సత్తయ్య మాట్లాడుతూ నరేంద్ర మోడీ నాయకత్వంలోని కార్పొరేట్ అనుకూల కేంద్ర బీజేపీ ప్రభుత్వం బరితెగించి ప్రజా కార్మిక వ్యతిరేక పాలన సాగిస్తుందన్నారు. జాతీయ సహజ వనరులు, ప్రభుత్వ రంగ సంస్థలను కారుచావుకగా స్వదేశీ, విదేశీ కార్పొరేట్లకు అమ్మేస్తుందని తెలిపారు. డిజిల్, పెట్రోల్, వంటగ్యాస్, నిత్యవసర సరుకుల ధరలు పెంచి ప్రజల నడ్డి విరిచిందన్నారు. సామాన్యులపై భారాలు, సంపన్నులకు వరాలు అందించే విధంగా తన పెట్టుబడిదారి వర్గ స్వభావాన్ని చాటుకుంటున్నదని, అనేక మంది త్యాగాలు రక్త తర్ప నం తో సాధించుకున్న కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్ లుగ మారుస్తూ పార్లమెంట్ లో చట్టం చేసిందని విమర్శించారు. రాష్ట్రంలో గ్రామపంచాయతీ కార్మికులు స్కూల్ స్వీపర్లు సమ్మెలు చేస్తున్నారని వారి సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చొరవ చూపాలని డిమాండ్ చేశారు. వారి పోరాటాలకు సీఐటీయూ సంపూర్ణ మద్దతును తెలియజేసిందని, జాతీయ కార్మిక సంఘాలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉద్యోగ కార్మిక సంఘాల ఫెడరేషన్‌ల ఆధ్వర్యంలో ఆగస్టు 9న జిల్లా కలెక్టరేట్ ముందు, ఆర్డీవో కార్యాలయం ముందు నిర్వహించే మహాధర్నాలలో కార్మిక వర్గం పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు అద్దంకి నరసింహ అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు సలివొజు సైదాచారి, సాగర్ల యాదయ్య గంజి నాగరాజు, నకరికంటి సుందరయ్య, ఆవురేష్ మారయ్య, కత్తుల జగన్, సాగర్ల మల్లయ్య, పల్లె నగేష్, కార్టింగ్ రవి, బైరు నరసింహ, భీమనపల్లి శంకర్, కొండేటి అంజయ్య, ఐతరాజు రామచంద్రు, తదితరులు పాల్గొన్నారు.



పెయింటింగ్ కార్మికుడు ఆత్మహత్య
నవతెలంగాణ-మిర్యాలగూడ



మిర్యాలగూడ పట్టణంలోని హౌసింగ్ బోర్డ్ చెరువు వద్ద నివాసం ఉంటున్న పెయింటింగ్ కార్మికుడు ఎండీ. ఫయాజ్ (33) శనివారం తెల్లవారుజామున ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కుటుంబంలో నెలకొన్న చిన్న కలహాల కారణంగా మునస్థాపన గురై ఇంట్లో ఫ్యాన్‌కు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు సీఐ రాఘవేంద్ర తెలిపారు.

సీఐటీయూ నాయకులు పరామర్శ

ఆత్మహత్య చేసుకున్న ఫయాజ్ కుటుంబాన్ని సీఐటీయూ నాయకులు డబ్బికార్ మల్లేష్, డాక్టర్ మల్లు గౌతమ్‌రెడ్డి, రాగిరెడ్డి మంగారెడ్డి, బీఎం నాయుడు, పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు మంద రాజు పరామర్శించి 6వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ప్రస్తుతం పనులు లేక పెయింటింగ్ కార్మికులు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వాపోయారు. ఫయాజ్ కుటుంబాన్నీ ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

నేటి నుండి 15వరకు సంక్షేమ హాస్టళ్ల సమస్యలపై సర్వే

- కేవీపీఎస్ జిల్లా ప్రధానకార్యదర్శి కోటగోపి

నవతెలంగాణ-సూర్యాపేట



జిల్లాలోని సంక్షేమ హాస్టళ్ల విద్యార్థుల సమస్యలపై కేవీపీఎస్ ఆధ్వర్యంలో ఈనెల ఆరో తేదీ నుండి 15 వ తేదీ వరకు సర్వే నిర్వహించనున్నట్టు కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట గోపి తెలిపారు.శనివారం స్థానిక ఎంవీఎన్ భవనంలో కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు మర్రి నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు.సంక్షేమ హాస్టల్లో సమస్యలపై జిల్లా వ్యాప్తంగా సర్వేలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా విద్యార్థులకు మెస్,కాస్మోటిక్ చార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు.అనేక హాస్టళ్లలో సొంత భవనాలు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు.జిల్లా వ్యాప్తంగా సమస్యలపై సర్వేలు నిర్వహించి అధికారులకు వినతి పత్రాలు ఇవ్వరున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు నందిగామ సైదులు ,బేకుల సుధాకర్ ,జిల్లా సహాయ కార్యదర్శి పిండిగ నాగమణి, జిల్లా కమిటీ సభ్యులు ఇరుగు రమణ, పేరం బాలస్వామి,కోదాటి సైదులు, గిరి తదితరులు పాల్గొన్నారు

అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు నగదు అందజేత
నవతెలంగాణ-చౌటుప్పల్



చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2022-23 విద్యా సంవత్సరంలో పదో తరగతిలో అత్యుత్తమ మార్కులు సాధించిన 15 మంది విద్యార్థులకు శనివారం పద్మశాలి యువ జనసంఘం ఆధ్వర్యంలో పద్మజ్యోతి బహుమతులు, నగదు, మెమోంటోలు అంద జేశారు. ప్రధానోపాధ్యాయులు ప్రసాద రావు అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షులు బడుగు యాదగిరి, మిర్యాల శివరంజని, పెద్ది జగదీశ్, బడుగు శ్రీరాములు, గోశిక బాలనర్సింహా, బాలరాజు, భావనారుషి, బడుగు బాలరాజు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మద్యం టెండర్లకు మూడు దరఖాస్తులు

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

జిల్లాలోని మద్యం టెండర్లకు శనివారం మూడు దరఖాస్తులు వచ్చాయి. ఈ మూడు దరఖాస్తు నల్లగొండ పట్టణం నుండే వచ్చినట్లు ఎక్సైజ్‌శాఖ అధికారులు తెలిపారు. ఈనెల 18 వరకు స్వీకరించిన దరఖాస్తులకు 21న లక్కీ డ్రా ద్వారా అభ్యర్థులను ఎంపిక చేసి మద్యం షాపులను కేటాయించనున్నారు.

అసెంబ్లీలో మిర్యాలగూడ జిల్లా ఏర్పాటు ప్రస్తావన

నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడను ప్రత్యేక జిల్లాగా ఏర్పాటు చేయాలని కోరుతూ మిర్యాలగూడ జిల్లా సాధన సమితి అధ్వర్యంలో చేపడుతున్న ఉద్యమాన్ని దృష్టిలో పెట్టుకొని శనివారం రాష్ట్ర శాసనసభలో మిర్యాలగూడ శాసన సభ్యులు నల్లమోతు భాస్కర్‌రావు మిర్యాలగూడ జిల్లాగా ఏర్పాటు చేయాలని ప్రభుత్వం దృష్టికి తెచ్చారు. రాష్ట్రంలో అతిపెద్ద రెవెన్యూ డివిజన్‌గా మిర్యాలగూడ వున్నదని జిల్లాగా చేయాలనీ కోరారు. మిర్యాలగూడ, హుజూర్ నగర్, నాగర్జున సాగర్ నియోజక వర్గాలతో కలిపి మిర్యాలగూడను కొత్త జిల్లా చేయాలనీ విజ్ఞప్తి చేశారు.

ఫార్మాకంపెనీ అనుమతులు రద్దు చేయాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు మండల శ్రీశైలం

నవతెలంగాణ-మునుగోడు



గట్టుప్పల్‌లో చేపట్టిన ఫార్మా కంపెనీ, మునుగోడు మండలంలోని కిష్టాపురం గ్రామంలో నూతనంగా చేపడుతున్న ఫార్మకంపెనీ అనుమతులు రద్దు చేయించే బాధ్యత ప్రభుత్వానిదేనని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం అన్నారు. శనివారం మునుగోడు మండలంలోని కిష్టాపురం గ్రామంలో నూతనంగా చేపడుతున్న ఫార్మకంపెనీ అనుమతులు రద్దు చేయాలని మండలంలోని కల్వకుంట్ల గ్రామంలో నిరసన తెలిపారు. అనంతరం మండల కేంద్రంలోని సీపీఐ(ఎం) కార్యాలయంలో ఏర్పాటు చేసిన మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఫార్మా కంపెని ఏర్పాటు చేయడం వల్ల ఈ ప్రాంతంలోని ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడతారని, వాతావరణ కాలుష్యం ఏర్పడడంతో భూగర్భ జలాలు, ప్రజలు అనారోగ్య పారిన పడడమే కాకుండా పంటల దిగుబడి తగ్గి రాను రాను భూములు వ్యవసాయానికి పనికి రాకుండా పోతాయి. చిన్నపిల్లలు ఎదుగుదల లేకుండా పోతుందని తెలిపారు. ప్రజల ప్రాణాలతో చెలగాటమాడే ఫార్మా కంపెనీని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. మండల సహాయ కార్యదర్శి వరికుప్పల ముత్యాలు, సాగర్ల మల్లేష్, కొంక రాజయ్య, యాసరాని శ్రీను, దుబ్బ రాములు తదితరులు పాల్గొన్నారు.

ఆశావర్కర్లకు జాబ్‌చార్ట్ ఇవ్వాలి

- సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతమ్‌రెడ్డి

నవతెలంగాణ-మిర్యాలగూడ



ఆశా వర్కర్లకు జాబ్‌చార్ట్ ఇవ్వాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతమ్‌రెడ్డి కోరారు. శనివారం ఆశ వర్కర్లు తమ సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం అయ్యే విధంగా చూడాలని వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆశ వర్కర్లకు ఫిక్స్ వేతన ఇవ్వాలన్నారు. టీబీ స్పూటమ్ బాక్సను తీసుకొని రమ్మని చెపొద్దని డిమాండ్ చేశారు. కార్యకర్తలకు హెల్త్ కార్డులు ఇవ్వాలని, ఆరోగ్యకరమైన సెలవులు మంజూరు చేయాలని, పని భారం తగ్గించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్లు ఎస్‌కే.తహెరా, ఏ.జ్యోతి, స్వర్ణ, గోపిక, సరస్వతి, రాజేశ్వరి, కళ, రామశేషు, లోకేశ్వరి, వంగతాయి, రజిత, సరిత, కీర్తన, అనిత, భాగ్యమ్మ, ధనలక్ష్మి, రమాదేవి, రాణి, ముంతాజ్, మల్లేశ్వరి, మాధవి పాల్గొన్నారు.



పనులను పూర్తి చేయాలి

- మున్సిపల్ చైర్మెన్ మందడి సైదిరెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

పట్టణంలోని మూడవ వార్డులో గల ఎఫ్సీఐ హమాలి వర్కర్స్ కాలనీలోని ప్రజలకు త్రాగు నీటి సౌకర్యం కల్పించాలని, వీధిలైట్లను వెంటనే ఏర్పాటు పనులను తక్షణమే పూర్తి చేయాలని మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి సంబంధిత సిబ్బందికి సూచించారు. శనివారం పట్టణంలోని మూడో వార్డులో గల ఎఫ్సీఐ హమాలీ వర్కర్స్ కాలనీలో మున్సిపల్ చైర్మెన్ మందడి సైదిరెడ్డి పర్యటించారు. కాలనీలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని సిబ్బందికి సూచించారు. రోడ్డుకు ఇరువైపులా చెట్లను ఏర్పాటు చేయాలని, ఖాళీ స్థలంలో క్రీడా ప్రాంగణం, పట్టణ ప్రకృతి వనం ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. శానిటేషన్ అధికారులు స్పెషల్ డ్రైవ్ చేపట్టి కాలనీ మొత్తాన్ని శుభ్రం చేయాలని సూచించారు. రెవెన్యూ అధికారులు ఇంటి నెంబర్లను కేటాయించాలని సూచించారు. పనులన్నీ త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వార్డ్ కౌన్సిలర్ పీ. జానయ్య, మున్సిపల్ కమిషనర్ డాక్టర్ కేవీ. రమణ చారి, మున్సిపల్ ఈఈ రాములు, పబ్లిక్ హెల్త్ ఈఈ జి. సత్యనారాయణ, డి. వెంకన్న, ఏఈ దిలీప్, రవీందర్, శానిటేషన్ ఇన్స్పెక్టర్ నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.



ప్రహరీ గోడ పూర్తిగా నిర్మించాలని వినతి

నవతెలంగాణ-దామరచర్ల

దామరచర్ల మండల కేంద్రంలో కస్తూర్బా గాంధీ పాఠశాలకు ప్రహరీ గోడ నిర్మించాలని కోరుతూ ఎస్ ఎఫ్ఐ ఆధ్వర్యంలో స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో శనివారం వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా సహాయ కార్యదర్శి కుర్ర సైదానాయక్, డివైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు మాలోతు వినోద్ నాయక్ మాట్లాడారు. దామరచర్లలోని కస్తూర్బా గాంధీ పాఠశాలకు ప్రహరీ గోడను నిర్మించాలని పలు మార్లు అధికారులకు విన్న వించినా ఫలితం లేదని చెప్పారు.ఇప్పటికైనా కస్తూర్బా గాంధీ పాఠశాల ప్రహరీ గోడ నిర్మించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ సోషల్ మీడియా రాష్ట్ర కమిటీ సభ్యులు జగన్ నాయక్, దామరచర్ల మండల కార్యదర్శి వీరన్న, అజయ్, శివ, మధు, తరుణ్, అఖిల్ శ్రీకాంత్, చంటి, దత్తు తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన బియ్యం పంపిణీ చేయాలి

- డీఎస్ఓ వెంకటేశ్వర్లు
- మిర్యాలగూడ గోదాముల ఆకస్మిక తనిఖీ

నవతెలంగాణ-మిర్యాలగూడ

జిల్లాలోని అన్ని రేషన్ షాపులలో ఈనెల 11 నుంచి నాణ్యమైన ఫోర్టీ ఫైడ్ బియ్యం పంపిణీ చేయాలని జిల్లా పౌరసరఫరాలశాఖ అధికారి వెంకటేశ్వర్లు ఆదేశించారు. శనివారం మిర్యాలగూడ పట్టణంలోని బియ్యం గోదాములను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం పలు సూక్ష్మ పోషకాలతో కూడిన, పోర్టి ఫైడ్ చేసిన నాణ్యమైన బియ్యం అందించేందుకు సిద్ధమైందని, ఈ బియ్యం వాడకం వలన రక్తహీనత తగ్గి శరీరంలో పోషక విలువలు పెరుగుతాయన్నారు. ప్రజలకు సకాలంలో అందించేందుకు ఈనెల 10వ తేదీలోపు అన్ని రేషన్ షాపులకు పోర్టి ఫైడ్ బియ్యం చేర్చాలని, 11నుండి డీలర్లు కార్డు వినియోగదారులకు బియ్యం పంపిణీ చేయాలని ఆదేశించారు. ఆయన వెంట పౌరసరఫరాల డీఎం నాగేశ్వరరావు, డీటీ సీఎస్ జావీద్ తదితరులు ఉన్నారు.



60 ఏండ్లు పైబడిన వారికి ఉచిత వైద్య సేవలు

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

వృద్ధాప్య సమయంలో వచ్చే అనేక రకాల జబ్బులకు వైద్యం చేయించడం ఎంతో ఖర్చుతో, ఇబ్బందులతో కూడిన విషయం ఇలాంటి వయోవృద్ధులకు ఆరోగ్య పరంగా పూర్తి స్థాయి వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో కామినేని ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ హాస్పిటల్, నార్కట్‌పల్లి వారు 60 ఏండ్లు పైబడిన వారికి అన్ని రకాల వైద్య సేవలు పూర్తి, అత్యవసర వైద్య సేవలు పూర్తి ఉచితంగా అందిస్తున్నట్లు హాస్పిటల్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎంఈ లూథర్ తెలిపారు. శనివారం హాస్పిటల్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా హాస్పిటల్ వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ బీ.రంగరావు మాట్లాడుతూ అత్యవసర పరిస్థితులలో సకాలంలో సరిఅయినా వైద్యం అందకపోవడం కారణంగా అధిక మరణాలు సంభవిస్తున్నాయి. ఈ మధ్య కాలంలో మనం గుండెపోటుతో, రోడ్డు ప్రమాదాల్లో మరణించే వారి సంఖ్య ఎక్కువగా చూస్తున్నాం. సమయానికి వైద్యం అందక, వైద్య ఖర్చు వెచ్చించలేక ఇబ్బంది పడుతున్నారు. అలాంటి వారి కోసం సకాలంలో సరిఅయిన వైద్యం అందించాలనే ఉద్దేశంతో కామినేని ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ హాస్పిటల్ పూర్తి ఉచితంగా అత్యవసర వైద్య సేవలు అందిస్తున్నామన్నారు. ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలి అనుకున్న వారు 94910 38393 నెంబర్ కి సంప్రదించాలని, కామినేని హాస్పిటల్స్ మార్కెటింగ్ డిపార్ట్మెంట్ గ్రూప్ హెడ్ కె. సత్యనారాయణలి తెలిపారు. మరిన్ని వివరాలకు 94902 94949ను సంప్రదించాలన్నారు.

ఎమ్మెల్యే భగత్‌పై అసత్య ప్రచారం తగదు

నవతెలంగాణ-పెద్దవూర

ఈ నెల 4 వ తేదిన పెద్దవూర మండల కేంద్రంలో నాగార్జునసాగర్ నియోజకవర్గ గిరిజన నాయకులు గిరిజనులందరు కలిసి నాగార్జున సాగర్ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్‌పై కొంతమంది కాంగ్రెస్ నాయకులు అసత్య ఆరోపణలు చేశారని, ఆ ఆరోపణలను నాగార్జునసాగర్ నియోజకవర్గ గిరిజన నాయకులం అందరం ఖండిస్తున్నామని బీఆర్ఎస్ మండల అధ్యక్షులు జటావత్ రవి నాయక్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎమ్మెల్యే చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక కొంతమంది కాంగ్రెస్ పార్టీ నాయకులు అసత్య ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. ఈ సమావేశంలో నాగార్జునసాగర్ నియోజకవర్గ అధ్యక్షులు కేతావత్ బిక్షనాయక్, ఎంపీటీసీ బాలాజీ, తిరుమలగిరి మండల అధ్యక్షులు పిడిగం నాగయ్య, శివాజీనాయక్, జిల్లా యువజన ప్రధాన కార్యదర్శి శ్రీకర్ నాయక్, మల్లికార్జున నాయక్ తదితరులు పాల్గొన్నారు.



లోటస్‌స్కూల్ చిన్నారులకు అంతర్జాతీయ స్వర్ణనంది పురస్కారాలు

నవతెలంగాణ-మిర్యాలగూడ

ఆగస్ట్ 2 న హైదరాబాద్ రవీంద్ర భారతిలో శాంతి కృష్ణ సేవా సమితి హైదరాబాద్ నిర్వహించిన అంతర్జాతీయ నృత్యోత్సవంలో మిర్యాలగూడ అశోక్ నగర్‌లో గల లోటస్ స్కూల్‌లో 9 వ తరగతి చదివే చిన్నారి గాయత్రి, ఏడవ తరగతి చిన్నారులు హైందవి, చిద్వి లాసినిలకు స్వర్ణ నంది పురస్కారాలు గెల్చుకున్నారు. తెలంగాణ గ్రామీణాభివృద్ధి శాక మాత్యులు ఎర్రబెల్లి దయాకర్‌రావు ,మాజీ ఐఏఎస్ జేడీ లక్ష్మీనారాయణ చేతుల మీదుగా స్వర్ణ నంది పురస్కారాలు అందుకున్నారు. అదే విదంగా డిసెంబర్ 24న హైదరాబాద్‌లో జరిగే గిన్నిస్ వరల్డ్ రికార్డ్ నృత్యోత్సవంలో పాల్గొనే అవకాశం దక్కించుకున్నారు. ఈ సందర్భంగా లోటస్ పాఠశాల చైర్మెన్ బొడ్డుపల్లి వరప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంతోపాటు వారిలో దాగి ఉన్న సృజనాత్మక శక్తిని వెలికి తీసేందుకు తమ పాఠశాల ఎల్లవేళలా పనిచేస్తుందని పురస్కారం సాధించిన విద్యార్థులను సన్మానించి మిమ్మల్ని అందజేశారు.

ఓపెన్ అడ్మిషన్స్ పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-త్రిపురారం

తెలంగాణ ఓపెన్ స్కూల్ అధ్వర్యంలో కొనసాగుతున్న అడ్మిషన్స్ పోస్టర్లను శనివారం చెన్నైపాలెం ఉన్నత పాఠశాలలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు గోపీ, ఓపెన్ స్కూల్ సహాయ కోఆర్డినేటర్ మాలోత్ దశరథ్ నాయక్ మాట్లాడారు. ఓపెన్ టెంత్, ఇంటర్ డ్రాప్ ఔట్ అయిన విద్యార్థులకు వరమన్నారు. రెగ్యులర్ విద్యార్థులతో సమానంగా ఓపెన్ విద్యార్థులను పరిగణిస్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సైదులు, మక్లానాయక్, నరసింహస్వామి, శ్రీనివాస్, శ్రీదేవి, దుర్గామల్లేశ్వరి, జ్యోతి, తిర్పమ్మ తదితరుల పాల్గొన్నారు.

పీఎంస్వానిధిసే సమృద్ధిపై అవగాహన

నవతెలంగాణ-మిర్యాలగూడ

స్థానిక ఎంపీడీవో కార్యాలయంలోని రైతు వేదికలో శనివారం పీఎం స్వా నిధి సే సమృద్ధిపైన అవగాహన సమావేశం మెప్మా రిసోర్స్ పర్సన్స్‌కు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ కరుణాకర్ మాట్లాడుతూ స్ట్రీట్ వండర్స్ ఏ కాకుండా వాళ్ళ కుటుంబ సభ్యులకు కూడా పీఎం స్వా నీ వీరికి 8 రకాల స్కీములు ఉన్నాయని తెలిపారు. మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్ మాట్లాడుతూ సిటిజన్ ఫీడ్బ్యాక్ విషయంలో మిర్యాలగూడ పట్టణము వెనుకంజలో ఉందన్నారు. ఈ వారం రోజుల్లో సిటిజన్ ఫీడ్బ్యాక్‌లో మనం ముందుగా ఉండాలని తెలియజేశారు. అలాగే హరితహారం కార్యక్రమాన్ని కూడా దిగ్విజయం చేయాలని కోరారు. మన పరిసరాలను శుభ్రంగా ఉంచుకొని ప్రతి ఇంటిలో మొక్కలు నాటాలని కోరారు. ఈ కార్యక్రమంలో మెప్మా డీఎంసీ శివాజీ నాయక్, సిడిపిఓ మమత, డిప్యూటీ తాసిల్దార్ జావీద్, లేబర్ డిపార్ట్మెంటు సుధాకర్ రెడ్డి, బ్యాంకు అధికారులు లోకేష్ కోటేశ్వరరావు, కన్నదాసన్, సిద్ధార తదితరులు పాల్గొన్నారు.

8లోపు క్రీడాప్రాంగణాలను పూర్తి చేయాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

మండలంలోని ఆయా గ్రామాల్లో తెలంగాణ క్రీడా ప్రాంగణాలను ఈనెల 8 లోపు పూర్తి చేయాలని ఎంపీడీవో గార్లపాటి జ్యోతిలక్ష్మి అన్నారు. శనివారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులకు ఏర్పాటుచేసిన సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. హ్యాబిటేషన్ పనులను ఈనెల 14 లోపు పూర్తి చేయాలని సూచించారు. హరితహారం కార్యక్రమంలో భాగంగా లక్ష్యానికి అనుగుణంగా మొక్కలను నాటాలన్నారు. గ్రామాల్లో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా వారంలో ఒకరోజు ఫ్రైడే డ్రై డే గా పాటించి నీటి నిల్వలు లేకుండా చేయాలని అన్నారు. గ్రామంలో డెంగ్యూ జ్వరాలు ప్రబలకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. నీరు నిలువ ఉన్నచోట ఆయిల్ బాల్సును వేయాలని, ప్రతిరోజు పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని ఆమె ఆదేశించారు. గ్రామపంచాయతీ సిబ్బంది సమ్మెలో ఉండడంతో ప్రత్యామ్నాయంగా డైలీ సిబ్బందిని పెట్టుకొని పని చేయించాలని సూచించారు. సమావేశంలో ఎంపీఓ వీరారెడ్డి కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్యవైశ్యులకు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

నవ తెలంగాణ- చిట్యాలటౌన్

రాష్ట్రంలో నిరుపేద వైశ్యుల పిల్లల చదువులకు చిరు వ్యాపారస్తులకు వారి అభివృద్ధి కొరకు గత ఎన్నికల ముందు సీఎం కేసీఆర్ కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని జిల్లా ఆర్యవైశ్యుల సంఘం అధ్యక్షులు వనమా వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని శనివారం డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్యవైశ్యులకు కార్పొరేషన్ ఏర్పాటు చేస్తే రెడ్డి కార్పొరేషన్ తో ముడి పెట్టడం జరిగిందని ఇలా పేర్కొనడం కరెక్ట్ కాదని అన్నారు.

ఇద్దరు అంతర్ జిల్లా దొంగలు అరెస్టు

- ఏడు కార్లు, 7 బైకులు స్వాధీనం
- వివరాలు వెల్లడించిన ఎస్పీ అపూర్వరావు

నవతెలంగాణ-మిర్యాలగూడ



ఇద్దరు అంతర్ జిల్లాల దొంగలను అరెస్టు చేసి వారి వద్ద నుండి ఏడుకారులు, 7 బైకులను స్వాధీనం పట్టుకున్నట్లు, వీటి విలువ సుమారు అరవై లక్షల వరకు ఉంటుందని ఎస్పీ అపూర్వరావు తెలిపారు. శనివారం స్థానిక టూ టౌన్ పోలీస్ స్టేషన్‌లో డీఎస్పీ వెంకటగిరితో కలిసి ఆమె వివరాలు వెల్లడించారు. మిర్యాలగూడ పట్టణం అశోక్ నగర్‌లో నివసిస్తున్న షేక్ వాజీద్ అనే వ్యక్తి రెంట్ ఫర్ సెల్ఫ్ డ్రైవింగ్ పేరిట వ్యాపారం నిర్వహిస్తున్నాడన్నారు. ఇళ్ల వద్దనే ఉంటున్న ప్రైవేట్ కార్ నంబర్స్ ఉన్న కార్లను నెలకు ఇంత మొత్తం చెల్లిస్తానని సుమారు 20 కార్లు మిర్యాలగూడ, నల్లగొండ, హైదరాబాద్‌లకు చెందిన కార్ల యాజమానులతో ఒప్పందం చేసుకుని వ్యాపారం చేస్తున్నాడన్నారు. మధ్యలో దుర్బుద్ధితో కార్లను హైదరాబాద్ ఆల్కాపురికి చెందిన పొల్సారి రాజు సహకారంతో సుమారు 9కార్లను హైదరాబాద్‌కు చెందిన వారికే విక్రయించానని ఒప్పుకున్నాడన్నారు. నెంబర్ లేని ద్విచక్ర వాహనంపై శుక్రవారం మధ్యరాత్రి వెళ్తున్న పట్టణానికి చెందిన అనుమానిత బైక్ మెకానిక్ గుంటి చరణ్ అలియాస్ చంటిని విచారణ జరుపగా ఏడు బైకులు దొంగలించినట్లు ఒప్పుకున్నట్లు తెలిపారు. వాహనాల దొంగలను చాకచక్యంగా పట్టుకున్న పోలీస్ సిబ్బందిని అభినందించారు. దత్తతకు ఇచ్చిన 15 రోజుల పాపను రక్షించినందుకు ఎస్ఐ వెంకటేశ్వర్లు, హెడ్ కాన్స్టేబుల్ బుచ్చిరెడ్డి, మహిళ కాన్స్టేబుల్ ఆడెమ్మ, హోమ్ గార్డ్ శిల్పిలను అభినందించి ప్రశంస పత్రాలను అందజేశారు. రక్షింప బడ్డ పాప జిల్లా శిశు సంక్షేమ కమిటీ నల్లగొండ సంరక్షణలో ఉందని తల్లిదండ్రులకు అప్పగించనున్నామన్నారు. కేసును ఛేదించిన ఎస్ఐలు శివతేజ, శీనునాయక్, వెంకటేశ్వర్లు ను అభినందించారు. సమావేశంలో ఒన్, టూ టౌన్ ఇన్స్పెక్టర్లు నర్సింహారావు, రాఘవేందర్ పాల్గొన్నారు.

స్కూల్ స్వీపర్లను పర్మినెంట్ చేయాలి

- ఖాళీ స్వీపర్ పోస్టులు భర్తీ చేయాలి
- బడిగంటలు మోగిస్తూ, రోడ్లు ఊడుస్తూ వినూత్న నిరసన

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



రాష్ట్రవ్యాప్తంగా జిల్లా పరిషత్, మండల పరిషత్ స్కూల్‌లలో గత 50 సంవత్సరాలుగా పనిచేస్తున్న స్కూల్ స్వీపర్లను పర్మినెంట్ చేయకుండా వెట్టి చాకిరి చేయించుకుంటున్న ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి సరికాదని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య అన్నారు. తెలంగాణ రాష్ట్ర జిల్లా, మండల పరిషత్ స్కూల్ స్వీపర్ల సంఘం ఆధ్వర్యంలో 41వ రోజు రిలే నిరాహార దీక్షలో భాగంగా శనివారం జిల్లా పరిషత్ నుండి పెదగడియారం వరకు బడి గంటలు మోగిస్తూ రోడ్లు ఊడ్చుకుంటూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సత్తయ్య మాట్లాడారు. అనేక పాఠశాలలో స్వీపర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని,ఖాళీ పోస్టులు వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. స్వీపర్లను పర్మినెంట్ చేసి ఖాళీ పోస్టులు భర్తీ చేసే వరకు ఇతర సమస్యలు పరిష్కారం అయ్యేవరకు పోరాటాలు కొనసాగుతాయని హెచ్చరించారు. స్వీపర్ల పోరాటానికి తెలంగాణ బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) జిల్లా సహాయ కార్యదర్శి సలివోజు సైదాచారి, పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) జిల్లా కోశాధికారి గంజి నాగరాజు, పాల్గొని మద్దతు తెలిపారు. ఈ నిరాహార దీక్షలో తెలంగాణ రాష్ట్ర మండల పరిషత్, జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలల స్వీపర్ల సంఘం నల్లగొండ జిల్లా అధ్యక్షులు పనస నరసింహ గౌడ్, ఉపాధ్యక్షులు ఎండి.సత్తార్, పి. ఎల్లయ్య, ప్రధాన కార్యదర్శి ఎండి. అనీఫ్, కే.యాదగిరి, మహిళా అధ్యక్షురాలు పూలమ్మ, ఎం. నాగయ్య లింగయ్య, ఎం. దేవి, కోటయ్య వెంకటనారాయణ, ఎస్. స్వామి, చెన్న కృష్ణయ్య నాగయ్య, కృష్ణవేణి, సోమలింగమ్మ, తదితరులు పాల్గొన్నారు.



కల్యాణలక్ష్మీ పేదలకు వరం

- ఎమ్మెల్యే రవీంద్రకుమార్

నవతెలంగాణ-దేవరకొండ

కళ్యాణ లక్ష్మీ పేదలకు వరమని దేవరకొండ శాసనసభ్యులు, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కొండమల్లేపల్లి మండలానికి చెందిన 36మందికి రూ.36లక్షల కల్యాణ లక్ష్మీ చెక్కులను, చీరలను ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..కళ్యాణ లక్ష్మి సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన కల్యాణ లక్ష్మీ షాదీ ముబారక్ పథకాలు పేదింటి ఆడబిడ్డలకు కొండంత భరోసా ఇస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కుంభం శ్రీనివాస్‌గౌడ్, రైతు బంధు అధ్యక్షుడు కేసాని లింగారెడ్డి, పసునూరి యుగేందర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ మేకల శ్రీనివాస్‌యాదవ్, బీఆర్ఎస్ జిల్లా నాయకులు నేనావత్ రాంబాబు, నేనావత్ శంకర్, బొడ్డుపల్లి కృష్ణ, బలరాం, లింగం యాదవ్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



'ప్రతి సమస్యను పరిష్కరిస్తా'

నవతెలంగాణ-నకిరేకల్

ప్రతి సమస్యను తన ఇంటి సమస్యగా భావించి పరిష్కరించేందుకు కృషి చేస్తానని టీపీసీసీ రాష్ట్ర మాజీ కార్యనిర్వాహక కార్యదర్శి దైద రవీందర్ పేర్కొన్నారు. శనివారం నకిరేకల్ పట్టణంలోని పదో వార్డులో ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ హామీల కరపత్రాన్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అమలు చేయనున్న సంక్షేమ పథకాలను వివరించారు. టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి విస్మరించి పాలన సాగిస్తుందని దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో చైర్మన్ గార్లపాటి రవీందర్‌రెడ్డి, నాయకులు దేవులపల్లి వెంకన్న, తాటికొండ వెంకన్న, రామలింగం, కోటయ్య, పరమేషం, రావిరాల జానయ్య, పెద్ది బిక్షం, చామల వెంకన్న, ఎండీ.యూసుఫ్, దీకొండ ధనమ్మ , చనగోని రాజశేఖర్ గౌడ్, నర్సింగ్ మహేష్ గౌడ్, దైద సురేష్, వంటెపాక సతీష్, వంటెపాక నక్షత్, చెరుపల్లి సైదులు, రమాకాంత్, కందికంటి భాస్కర్, చనగోని నాగరాజు పాల్గొన్నారు.

అల్బెండజోల్ మాత్రలను సద్వినియోగం చేసుకోవాలి

- ఎంఈఓ బాలాజీనాయక్

నవతెలంగాణ-మిర్యాలగూడ

ఆల్బెండెజ్ జోల్ టాబ్లెట్స్ వేసుకొని సద్వినియోగం చేసుకోవాలని ఎంఈఓ బాలాజీ నాయక్ కోరారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాల మిర్యాలగూడ నందు జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవ కార్యక్రమాల్లో భాగంగా విద్యార్థులందరికీ శనివారం ఆల్బెండజోల్ టాబ్లెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏ.నర్సిరెడ్డి, ప్రకాష్ నగర్ పి హెచ్సీ డాక్టర్ ప్రసన్న లక్ష్మీ , ఎఫ్ ఎల్ ఎన్ నోడల్ అధికారి సాంబశివరావు, యాదగిరి పల్లి ప్రధానోపాధ్యాయులు కోల శ్రీనివాస్, ఊట్లపల్లి ప్రధానోపాధ్యాయులు తిరుపతి నాయక్, తెలంగాణ గిరిజన ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొర్ర కృష్ణకాంత్ నాయక్ తదితులు పాల్గొన్నారు.

పౌష్టికాహారంపై అవగాహన కల్పించాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ

పౌష్టికాహారం పై బాలింతలకు అంగన్వాడీ టీచర్లు అవగాహన కల్పించాలని ఐసీడీఎస్ సీడీపీఓ మమతా కోరారు. మిర్యాలగూడఅర్బన్ ప్రాజెక్ట్ పరిధిలో తల్లిపాల వారోత్సవాలు కార్యక్రమంలో భాగంగా శనివారం సీతారాంపురం సెక్టార్‌లోని వాసవి భవన్‌హాల్‌లో అంగన్వాడీ టీచర్స్‌కి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సామ్, మామ్ పిల్లలు, తల్లిపాల ప్రాముఖ్యత గురించి, గర్భిణీలు,బాలింతలు తగిన పౌష్టికాహారం తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ రేవతి, రాధిక, పద్మ, సుశీల, నజీమా, మాధవి, లీలకుమారి, కో ఆర్డినేటర్ కవిత, అంగన్వాడీ టీచర్స్ పాల్గొన్నారు.

ఉద్యమమే ఊపిరిగా కార్యకర్తలు పని చేయాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

ఉద్యమమే ఊపిరిగా ప్రతి యువజన కాంగ్రెస్ కార్యకర్తలు పని చేయాలని యువజన కాంగ్రెస్ జాతీయ కార్యదర్శి నల్గొండ పార్లమెంట్ ఇంచార్జి సయ్యద్ ఖాలీద్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్అ ధ్యక్షులు శివసేన రెడ్డి సూచన మేరకు మిర్యాలగూడ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ అజారుద్దీన్ ఆధ్వర్యంలో డోర్ టూ డోర్ ప్రచార కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గ యువజన కాంగ్రెస్ విస్తృత స్థాయి సమావేశం శనివారం స్థానిక రాజీవ్ భవన్‌లో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ జాతీయ కార్యదర్శి, నల్గొండ పార్లమెంట్ ఇంచార్జి సయ్యద్ ఖాలీద్ అహ్మద్, నల్లగొండ జిల్లా అధ్యక్షులు గౌని రాజరమేష్ యాదవ్ మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ప్రతి ఒక్క యువజన కాంగ్రెస్ కార్యకర్త పని చేయాలని ప్రతి ఒక్క బూత్ స్థాయిలో మన కార్యకర్తలు ఉండాలని, రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వస్తే ఏ హామీలను ఇస్తుందో ప్రతి గడపకు చేరేలా ఈ డోర్ టూ డోర్ కార్యక్రమం చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమం లో కొర్ర రామ్ సింగ్ నాయక్, జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి చిలుకూరి బాలు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల వేణు గోపాల్ రెడ్డి, ఎంపీటీసీ ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శి బెజ్జం సాయి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తమ్మడబోయిన అర్జున్, పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ సలీమ్, కౌన్సిలర్ గంధం రామక్రిష్ణ, వెంకన్నగౌడ్, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సిద్ధు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

భారత్‌బందును విజయవంతం చేయండి

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

మణిపూర్‌లో కుకీ ప్రజల మీద జరిగిన దాడులకు నిరసనగా, ఈవీఎంల రద్దు రద్దుచేసి దాని స్థానంలో బ్యాలెట్ పేపర్లను పెట్టాలని, బీసీల కులగనన చేయాలని, రైతులకు వ్యతిరేకంగా ఏర్పాటు చేసిన చట్టాలను తొలగించాలని డిమాండ్ చేస్తూ తలపెట్టిన భారత్ బందును జయప్రదం చేయాలనీ బహుజన ముక్తి పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు వజ్రగిరి అంజయ్య కోరారు. శనివారం అయన మిర్యాలగూడలో మాట్లాడుతూ మిర్యాలగూడ పట్టణంలోని విద్యాసంస్థలు, వ్యాపార సంస్థలు స్వచ్ఛందంగా బందుకు సహకరించాలని కోరారు. కార్యక్రమంలోబహుజన ముక్తి పార్టీ రాష్ట్ర కార్యదర్శి సిరిసిల్ల శ్రీనివాసు, పట్టణ అధ్యక్షులు సయ్యద్ మోసిన్, నీలకంఠం, లంబాడి హక్కుల పోరాట సమితి నాయకులు కృష్టా నాయక్, నాయకులు ఎల్లయ్య, క్రాంతి, సతీష్ పాల్గొన్నారు.

అధికార పార్టీ కార్యకర్తలకే బీసీబంధు

- కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నర్సింహాగౌడ్

నవతెలంగాణ-మునుగోడు

అధికార పార్టీ ఎమ్మెల్యే, ప్రజా ప్రతినిధులు సూచించిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు బీసీ లక్ష రూపాయల పథకం అధికారులు మంజూరు చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సురిగి నరసింహగౌడ్ ఆరోపించారు. శనివారం మండల కేంద్రంలోని స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికలు సమీపిస్తుండడంతో బీసీలను మభ్యపెట్టేందుకే బీఆర్ఎస్ ప్రభుత్వం బీసీ బందు పథకాన్ని తెరపైకి తెచ్చిందన్నారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న బీసీలందరికీ వరుస క్రమంలో బీసీ లక్ష రూపాయల పథకాన్నికి ఎంపిక చేయాలన్నారు. అధికారులు అధికార పార్టీ నాయకులకు లొంగకుండా బీసీ బంధు పథకాన్ని అర్హులైన వారందరికీ పారదర్శకంగా అందించాలన్నారు. ఈ సమావేశంలో మునుగోడు పట్టణ అధ్యక్షులు యాసరాని దినేష్, నాయకులు ముచ్చపోతుల నరసింహ, బోయపల్లి శ్రీనివాస్, పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పాలకూరి మహేష్, వెంకటరెడ్డి, బాలగోని వేణు, పెద్దపల్లి స్వామి, ఆరూరి కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ హామీలు నీటి మూటలు

నవతెలంగాణ-తుంగతుర్తి

సీఎం కేసీఆర్ రైతులకు రుణమాఫీ పేరుతో మళ్లీ వంచించాలని చూస్తున్నారని యూత్ కాంగ్రెస్ తుంగతుర్తి నియోజకవర్గ ఉపాధ్యక్షులు కొమ్ము జోహార్ ఆరోపించారు.శనివారం మండలకేంద్రంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. 2018 ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు ఏ ఒక్కటీ అమలు కాలేదని, ఓట్ల కోసం కొత్త డ్రామాలు తెరపైకి తీసుకొస్తున్నాడని మండిపడ్డారు.ఐదారేండ్లుగా రైతులు తీసుకున్న అప్పు అంతకు అంత వడ్డీలు పెరిగాయని, లక్షకు మరో లక్ష అప్పు అయిందని, ఇప్పుడు కేవలం లక్ష రుణమాఫీ చేస్తే వడ్డీలకే సరిపోతుందని అసలు రుణం అలాగే ఉంటుందని, రుణమాఫీ ఎక్కడ అవుతుందని మండిపడ్డారు.

సుప్రీంకోర్టు తీర్పుపై కాంగ్రెస్ నాయకుల హర్షం

నవతెలంగాణ-నాగారం

రాహుల్‌గాంధీపై బీజేపీ నాయకులు కుట్రలు పన్ని పరువు నష్టం కేసు నమోదు చేసి సూరత్ హైకోర్టు తీర్పుపై సుప్రీంకోర్టు స్టే ఇవ్వడంపైన జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల బుచ్చిబాబు గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తోడుసు లింగయ్య యాదవ్ హర్షం వ్యక్తం చేస్తున్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు. రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జూడో యాత్ర విజయవంతం కావడంతో ప్రధాని నరేంద్ర మోడీ భయపడుతున్నారని పేర్కొన్నారు. సుప్రీంకోర్టు తీర్పు నరేంద్ర మోడీకి చెంపపెట్టు లాంటిదని, చివరకు న్యాయమే గెలుస్తుంది అన్నదానికి ఇదియే నిదర్శనమని తెలిపారు.



క్రీడా ప్రాంగణాలకు స్థలాలు గుర్తించాలి

- **డీఆర్‌డీఏ పీడీ కిరణ్ కుమార్**

నవతెలంగాణ-పెన్‌పహాడ్

మండలంలోని వివిధ గ్రామాలలో క్రీడా ప్రాంగణాలకు స్థలాలు గుర్తించాలని జిల్లా డిఆర్ డిఎ పిడి సుందరి కిరణ్ కుమార్ అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ వెంకట్రావు ఆదేశాల మేరకు శనివారం మండలంలోని గాజులమల్కాపురం గ్రామంలో క్రీడా ప్రాంగణానికి గుర్తించిన స్థలాన్ని ఆయన పరిశీలించారు. క్రీడాప్రాంగణ ఏర్పాట్లను త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. అనంతరం గ్రామంలోని అంగన్వాడి సెంటర్లను, మన ఊరు మనబడి కార్యక్రమం ద్వారా పాఠశాలలో నూతనంగా నిర్మిస్తున్న డైనింగ్ హాల్ పనులను పరిశీలించారు. అదేవిధంగా పాఠశాల విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసి మెను వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మెగా పల్లె ప్రకృతి వనంను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలోగ్రామ సర్పంచ్ బండి ధనమ్మరామకృష్ణారెడ్డి, ఇంచార్జి ఎంపీడీవో బాణాల శ్రీనివాస్, ఎంపీఓ దొడ్డి నరేష్, ఏపీవో రవి, ఇంచార్జి పంచాయతి కార్యదర్శి నరేష్ పాల్గొన్నారు.



తల్లిపాలతోనే సంపూర్ణ ఆరోగ్యం

నవతెలంగాణ-గరిడేపల్లి

తల్లిపాలతోనే బిడ్డ సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని ప్రతి తల్లి ఆరు నెలల పాటు కేవలం తల్లిపాలను మాత్రమే బిడ్డకు ఆహారంగా ఇవ్వాలని సర్వారం సర్పంచ్ కర్నాటి నాగిరెడ్డి, అంగన్వాడీ టీచర్ ఆత్కూరి వంశీ ప్రియలు అన్నారు. మండలంలోని సర్వారం అంగన్వాడీ కేంద్రంలో శనివారం తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం అనిత, అంగన్వాడీ టీచర్లు, వంశీప్రియా, ఉషారాణి, ఆయా బరిగేల లలిత, ఆశా వర్కర్ జ్యోతి, ప్రమీల, గర్భిణీ స్త్రీలు, బాలింతలు పాల్గొన్నారు.

బెల్లం లారీ పట్టివేత

నవతెలంగాణ-పెన్‌పహాడ్

బెల్లం అక్రమ రవాణా చేస్తున్న లారీని పట్టుకొని సీజ్ చేసిన విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఎస్ఐ నర్సింగ్ వెంకన్నగౌడ్ తెలిపిన వివరాల ప్రకారం..గత నెల 24న మండలంలోని సింగారెడ్డిపాలెం గ్రామంలోని డబుల్ బెడ్రూం చేరువలో బెల్లంను అక్రమంగా రవాణా చేస్తున్న లారీని పట్టుకొని సీజ్ చేసి చేసినట్లు ఆయన తెలిపారు. కాగా అదే రోజు ఎఫ్ఐఆర్ నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు, నిందితుడు పక్క రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వ్యక్తి అని ఎస్ఐ తెలిపారు.



సేవచేస్తే పొగడ్తలు.. రెగ్యులర్ చేయమంటే అరెస్టులా

నవతెలంగాణ-పెన్‌పహాడ్

కరోనా కష్టకాలంలో సేవలు చేస్తే పొగడ్తలు.. ఇప్పుడు రెగ్యులర్ చేయమంటే అరెస్టులు చేస్తారా.. అని సెకండ్ ఏఎన్ఎంల మండల అధ్యక్షురాలు సరిత ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం హైదాబాద్‌లో తమను రెగ్యులర్ చేయాలని నిరసన తెలుపుతున్న కొందరిని అరెస్ట్ చేశారని, వారిని బేషరతుగా విడుదల చేయాలని మండల కేంద్రంలోని పీహెచ్సి ఎదుట శనివారం నిరసన చేపట్టారు. తమ న్యాయపరమైన కోరికలు నెరవేర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో సెకండ్ ఏఎన్ఎంలు లక్ష్మమ్మ సైదమ్మ, నాగలక్ష్మి, సుజాత, దుర్గాభవాని, సునీత, ధనమ్మ దుర్గ, మాధవి, తదితరులు పాల్గొన్నారు.



గాలికుంటు నివారణ టీకాల కార్యక్రమం

నవతెలంగాణ-కోదాదరూరల్

పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో తమ్మర గ్రామంలో పశువులకు గాలికుంటు నివారణ టీకాలు వేసినట్లు డాక్టర్ ఎంఎం.ఖాన్ శనివారం తెలిపారు. పశువులలో గాలి కుంటు వ్యాధి సోకినట్లయితే పశువులు అధిక జ్వరంతో బాధపడుతూ ఉంటాయని నాలుక మీద, నోటిలో పుండ్లు ఏర్పడి పశువులు మేత మెయ్యడానికి ఇబ్బందులు గురి అవుతుంది తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ డైరెక్టర్ కమతం వెంకటయ్య, నిడికొండ కనకయ్య, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

పీఆర్టీయూ సభ్యత నమోదు

నవతెలంగాణ-అర్వపల్లి

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం పీఆర్టీయూ మండల అధ్యక్షులు ఎల్లయ్య, ప్రధాన కార్యదర్శి వి.సైదులు ఆధ్వర్యంలో ఆ సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ బాలునాయక్, పీఆర్టీయూ రాష్ట్ర ,జిల్లా బాధ్యులు జి.చంద్రారెడ్డి, జే.పురుషోత్తం,ఎస్.మల్లారెడ్డి, కె.మురళీకృష్ణ, సీనియర్ సభ్యులు ఎ.కృష్ణారెడ్డి,నాగారం మండల అధ్యక్ష,కార్యదర్శికే.రమేష్,కే.చక్రధర్ మండల బాధ్యులు ఎం.సాయిలు, ప్రాథమిక సభ్యులు ఎల్.రవి, ఎం.లింగారెడ్డి, ఎస్.శేఖర్ జి.నాగరాజు,బి.శ్రీనివాస్, జి.గురుప్రసాద్, బి.వేమారెడ్డి, వై.శ్రీధర్‌రెడ్డి, వి.రవీందర్‌రెడ్డి, జి.కేశవరెడ్డి,ఎస్.గోపాల్ కె.లింగయ్య ,జి.సుధారాణి యస్.శైలజ,యస్.జయసుధ,బి.శోభ, జి.మంజుల యస్.కరుణ ,డి.సునీత, ప్రశాంతి తదితరులు పాల్గొన్నారు.

మణిపూర్‌లో అల్లర్లకు కేంద్రం బాధ్యత వహించాలి

- **రైతుసంఘం రాష్ట్ర నాయకులు మల్లు నాగార్జునరెడ్డి**

నవతెలంగాణ-సూర్యాపేట



మూడు నెలలుగా మణిపూర్‌లో జరుగుతున్న అల్లర్లకు,మహిళలపై జరుగుతున్న దాడులు, హత్యలకు కేంద్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని రైతు సంఘం రాష్ట్ర నాయకులు మల్లు నాగార్జునరెడ్డి డిమాండ్ చేశారు.శనివారం స్థానిక ఎంవీఎన్.భవన్‌లో కేవీపీఎస్ ఆధ్వర్యంలో మణిపూర్ అల్లర్లు - కేంద్ర ప్రభుత్వ వైఖరి అనే సబ్జెక్టుపై జరిగిన స్టడీ సర్కిల్‌లో ఆయన మాట్లాడారు.మూడు నెలలుగా మణిపూర్‌లో మహిళలపై, ఆదివాసీ గిరిజనులపై దాడులు జరుగుతుంటే ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. మహిళలను వివస్త్రను చేసి ఊరేగింపు చేసిన ఘటన దుర్మార్గమన్నారు.అలాంటి అనేక దుర్మార్గ ఘటనలు మణిపూర్ లో జరిగితే వాటిని నివారించక పోగా బాహ్య ప్రపంచానికి తెలియకుండా ఇంటర్నెట్ బందు చేశామని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి మాట్లాడడం సిగ్గుచేటన్నారు.మణిపూర్ ఘటనలపై సుప్రీంకోర్టు స్పందించే వరకు ప్రధానమంత్రి నోరు మెదపకపోవడం దుర్మార్గమన్నారు.దేశంలోని ప్రతిపక్ష పార్టీలు మణిపూర్‌లో జరుగుతున్న అల్లర్లపై పార్లమెంట్‌లో చర్చ జరగాలని పట్టుబడుతుంటే ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణం అన్నారు. మణిపూర్ అల్లర్లకు ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి బీరేన్ సింగ్ బాధ్యత వహిస్తూ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.మనువాదుల పాలనలో మహిళలకు దళితులకు, ఆదివాసీలకు రక్షణ లేకుండా పోయిందన్నారు.భారత రాజ్యాంగంలో పేర్కొన్న ప్రజాస్వామ్యం లౌకికత్వాన్ని మంటగలిపే విధంగా దేశంలో పాలన కొనసాగుతుందన్నారు. భారత రాజ్యాంగ రక్షణ కోసం ప్రజాస్వామ్య హక్కుల కోసం ఉద్యమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి కోటగోపి, జిల్లా అధ్యక్షులు మల్రి నాగేశ్వరరావు, జిల్లా ఉపాధ్యక్షులు నందిగామ సైదులు, పిండిగనాగమణి, సుధాకర్, జిల్లా నాయకులు పేరం బాలస్వామి, కోదాటి సైదులు, ఇరుగు రమణ, గిరి తదితరులు పాల్గొన్నారు.

ఆయిల్ ఫామ్‌సాగుతో అధికలాభాలు

- **జిల్లా ఉద్యాన శాఖ అధికారి శ్రీధర్**

నవతెలంగాణ-మద్దిరాల



ఆయిల్ ఫామ్ సాగుతో రైతులకు అధిక రాబడి ఉంటుందని జిల్లా ఉద్యాన శాఖ అధికారి బి.శ్రీధర్ అన్నారు.శనివారం మండలంలోని ముకుందాపురం గ్రామ రైతు వనపర్తి రవి వ్యవసాయ క్షేత్రం లో జెడ్పీటీసీ కన్నా సురాంభవీరన్నతో కలిసి మెగా ప్లాంటేషన్ కార్యక్రమంలో పాల్గొని ఆయిల్‌ఫామ్ మొక్కలను నాటారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరికి ప్రత్యామ్నాయపంటగా ఆయిల్ ఫామ్ సాగు చేపట్టాలని సూచించారు.మొక్కలు నాటిన నాల్గో ఏడాది నుండి దిగుబడి ప్రారంభమై 25 ఏండ్ల వరకు దిగుబడి పొందొచ్చన్నారు.సాగుకు ఉద్యాన శాఖ ద్వారా మొక్కలు, ఎరువులు, అంతర పంటల యాజమాన్యం, డ్రిప్ ఇరిగేషన్‌కు రాయితీ ఉందన్నారు.ఈ కార్యక్రమంలో ముకుందాపురం సర్పంచ్ అక్కిరెడ్డి జ్యోతి ఉపేందర్‌రెడ్డి, తుంగతుర్తి డివిజన్ ఉద్యాన అధికారిణి వి.స్రవంతి, ముకుందాపురం గ్రామపంచాయతీ కార్యదర్శి ఉమ, పతంజలి ఆయిల్‌ఫామ్ డీజీఎం యాదగిరి,మేనేజర్ హరీష్, ఫీల్డ్ ఆఫీసర్స్ శశి కుమార్, రవికుమార్, ఫీల్డ్ అసిస్టెంట్ భద్రాచలం, డ్రిప్ కంపెనీ ప్రతినిధులు అనిల్,జగదీశ్, గణేష్, రైతులు రవి, తదితరులు పాల్గొన్నారు.

బీసీలకు నాలుగు అసెంబ్లీ స్థానాలు కేటాయించాలి



నవతెలంగాణ-తిరుమలగిరి

రాష్ట్రంలో ఉన్న అన్ని రాజకీయ పార్టీలు ప్రతి పార్లమెంట్ నియోజకవర్గంలో నాలుగు అసెంబ్లీ స్థానాలను బీసీలకు అవకాశం కల్పించాలని బీసీ సంక్షేమసంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తన్నీరు రాంప్రభు డిమాండ్ చేశారు. శనివారం తిరుమలగిరి మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిబాపూలే విగ్రహం ముందు అఖిల భారత జాతీయ ఓబీసీ మహాసభ వాల్ పోస్టర్‌ను మండల కేంద్రంలోని బీసీ సంక్షేమ సంఘం నాయకుల చేతుల మీదుగా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ జాతీయ మహాసభకు 29 రాష్ట్రాల నుండి ఓబీసీ ప్రతినిధులతో పాటు అన్ని రాజకీయ పార్టీలకు చెందిన బీసీ నాయకులు హాజరవుతారన్నారు.ఆగస్టు 7న తిరుపతిలో జరిగే జాతీయ ఓబీసీ మహాసభకు రాజకీయ పార్టీలోని బీసీ నాయకులు పార్టీలకతీతంగా, జెండాలకతీతంగా హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొత్తగట్టు మల్లయ్య, అంబటి మహేష్‌గౌడ్, వంగరి బ్రహ్మం, కాసాని శ్యామ్‌యాదవ్, కడెం మల్లయ్య యాదవ్, గాదరబోయిన లింగయ్య యాదవ్, చిలకల ప్రకాష్, అడ్డబొట్టు చారి,దుస్సా రామ్మూర్తి, అరాని సోమరాజు, వంగరి సోమకృష్ణ, శీలం ఉపేందర్‌గౌడ్, మంటిపల్లిశివ, దేవులపల్లి గణేష్, ముద్దంగుల యాదగిరి,పాలబిందెల మహేష్, పులిగిల్ల యాదగిరి, సుంకరి కిరణ్, సోమాచారి, రమేష్, గూడూరు శ్రీనివాస్, ఎనగందుల రవి, మద్దూరి శేఖర్, కోటా రాములు మద్దూరి శేఖర్, వంగరి సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

చలో హైదరాబాద్‌ను విజయవంతం చేయండి

నవతెలంగాణ-కోదాదరూరల్



సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ టీఎస్‌సీపీఎస్ఈయూ డివిజన్ శాఖ సారథ్యంలో ఈ నెల 12 న చలో హైదరాబాద్ నిర్వహించే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆ సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి బడుగుల సైదులు, డివిజన్ అధ్యక్షులు పిడమర్తి అంకులయ్య ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. శనివారం పట్టణంలో సీసీ రెడ్డి స్కూల్ కేంద్రంలో ఎఫ్ఎల్ఎన్ శిక్షణ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ..పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమాల్లో ఎఫ్ఎల్ఎన్ శిక్షణ కేంద్రం డైరెక్టర్ ఎం.రామారావు, ఇన్చార్జులు వసంత, శ్రీనివాస రావు రిసోర్స్ పర్సన్స్ హమీద్, రవీంద్రరావు, సైదయ్య, శ్రీనివాసరావు, సి పి ఎస్ యూనియన్ కోదాడ మండల డివిజన్ బాధ్యులు ముక్తార్, శేఖర్, సైదిరెడ్డి, సరిత, స్రవంతి,రమాదేవి, జాన్సి, ధనలక్ష్మి, సత్యవతి, అనంతగిరి, కోదాడ మండలం ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రుణమాఫీ పేరుతో రైతులను మోసగిస్తున్న కేసీఆర్

నవతెలంగాణ-తిరుమలగిరి

సీఎం కేసీఆర్ రైతు రుణమాఫీ పేరుతో మళ్ళీ మోసం చేస్తున్నారని కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఎలిసోజ్ నరేష్ ఆరోపించారు.శనివారం ఆయన మున్సిపల్ కేంద్రంలో విలేకర్లతో మాట్లాడారు.2018 ఎన్నికల ముందు లక్షరూపాయల రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చి కాలయాపన చేస్తూ వచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వం ఇప్పుడు ఎన్నికల ముందు కేవలం రైతుల లక్ష రుణమాఫీ చేస్తామని కొత్త ఓట్ల డ్రామాలకి తెరలేపిందని మండిపడ్డారు. ఐదేండ్లుగా రైతులు తీసుకున్న అప్పుకు వడ్డీలు పెరిగాయని ఇంకో రూ. లక్ష అయ్యిందన్నారు. ఇప్పుడు కేవలం లక్ష రుణమాఫీ చేస్తే కేవలం వడ్డీ కే సరిపోయి రైతుల అసలు రుణం అలాగే ఉంటుందని రుణమాఫీ ఎక్కడ అవుతుందని ప్రశ్నించారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ మున్సిపల్ అధ్యక్షులు పేరాల వీరేష్,ఎస్టీ సెల్ అధ్యక్షుడు ప్రేమ్‌సాగర్, మైనార్టీ సెల్ తుంగతుర్తి నియోజకవర్గ అధ్యక్షులు ఎండి హాఫీజ్, సోషల్‌మీడియా అధ్యక్షులు కొత్తపల్లిఉపేందర్, రామోజీ, బాకీ రవి తదితరులు పాల్గొన్నారు.

ఆకస్మిక తనిఖీలు

నవతెలంగాణ-మద్దిరాల



మండలంలోని తహసీల్దార్ కార్యాలయాన్ని సూర్యాపేట జాయింట్ కలెక్టర్ ెంకట్‌రెడ్డి శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కార్యాలయంలో ధరణి సేవలతో పాటు పలు రికార్డులను పరిశీలించారు.ఆయన వెంట సీనియర్ అసిస్టెంట్ రామారావు కార్యాలయ సిబ్బంది ఉన్నారు.

విరాళాల సేకరణ

నవతెలంగాణ-నాగారం

ఇటీవల రాష్ట్రంలో భారీ వర్షాలు కురిసి వరదలతో ఇండ్లు రోడ్లు కోల్పోయిన వరద బాధితులకు సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో శనివారం నాగారం మండల కేంద్రంలో ఉన్న వివిధ షాపుల యజమాన్యం నుండి విరాళాలు సేకరించారు. అనంతరం గత మూడు రోజుల క్రితం గోడ కూలి ఒకే కుటుంబానికి చెందిన శీలం రాములు రామక్క కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి 50 కేజీల బియ్యాన్ని ఆర్థిక సహాయంగా అందజేశారు. అనంతరం వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు చెరుకు యాకలక్ష్మి, పులుసు సత్యం, మండల కార్యదర్శి కడియం కుమార్, అధికార ప్రతినిధి దేవరకొండ యాదగిరి, సీఐటీయూ మండల నాయకులు గుడిపూడి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

కోదాదరూరల్ : వరద బాధితులకు ప్రజలు ఆర్థిక సహాయం చెయ్యాలని సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి ఎం.ముత్యాలు అన్నారు. శనివారం పట్టణంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు వరద బాధితులకు ఆర్థిక సహాయార్థం విరాళాలు వసూలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఏసోబు, ఏడుకొండలు, లింగయ్య, రాములు, వెంకన్న శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



నాగారంలో...

మహిళ ఆత్మహత్య

నవతెలంగాణ-మద్దిరాల



మనస్తాపంతో పెట్రోల్ పోసుకొని మహిళ ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని రెడ్డిగూడెంలో శనివారం చోటు చేసుకుంది.ఎస్సై రవీందర్ తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన నాగెల్లి శ్రుతి(32) కొంతకాలంగా మూర్ఛ వ్యాధితో బాధ పడుతుంది.అనారోగ్య సమస్యతో పాటు ఆర్థిక సమస్య తోడు కావడంతో మనస్తాపం చెంది శుక్రవారం ఇంటి దగ్గర ఎవరూ లేని సమయంలో ఊరి చివరకు వెళ్లి పెట్రోల్ పోసుకొని ఆత్మ హత్యకు ప్రయత్నించగా మంటల్లో కాలుతున్న వ్యక్తి ను స్థానికులు గమనించి భర్త నాగెళ్ళి ఉపేందర్‌కు సమాచారం ఇచ్చారు.వెంటనే ప్రైవేట్ వాహనంలో చికిత్స కోసం సూర్యాపేట ఏరియాస్పత్రికి తరలించగా పరిస్థితి విషమించిందని వైద్యులు చెప్పారు.వారి సూచనలమేరకు మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ గాంధీ హాస్పిటల్‌కు తరలించగా వైద్యం పొందుతూ శనివారం మృతి చెందినది .మృతురాలికి ఒక బాబు,ఒక పాప ఉన్నారు. మృతురాలి సోదరుడు తరుణ్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

రెండోవిడత గొర్రెల పంపిణీని వేగవంతం చేయాలి



నవతెలంగాణ-సూర్యాపేట

రెండవ విడత గొర్రెల పంపిణీ పథకాన్ని వేగవంతం చేసి గొర్రెల మేకల పెంపకం దారులను ఆదుకోవాలని తెలంగాణ గొర్రెల మేకల పెంపకందారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వీరబోయిన రవి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శనివారం స్థానిక మల్లు వెంకటనర్సింహారెడ్డిభవన్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడారు.గొర్రెల కొనుగోలు కోసం వెళ్లే గొర్రెల మేకల పెంపకం దారులు రోజులకు తరబడి పరాయి రాష్ట్రం ఆంధ్రప్రదేశ్‌లో పడరాని పాట్లు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.యాదవులు గొర్రెలకోసం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి వెళ్లి అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.10 నుండి 15 రోజులవరకు అక్కడే ఉంటూ,పెట్రోల్ బంకుల్లో పడుకుంటూ రోడ్డమీద దొరికింది తింటూ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తంచేశారు.ఆరోగ్యకరమైన గొర్రెలు దొరకక పోవడంతో తిరిగి వేసారి అనారోగ్యంతో ఉండే గొర్రెలను తెచ్చుకోవడం మూలంగా మార్గమధ్యలోనే అవి మృతి చెందడంతో పెంపకందారులు ఆర్థికంగా తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు.ప్రభుత్వానికి యాదవులపై ఏ మాత్రం ప్రేమ,చిత్తశుద్ధి ఉన్నా గొర్రెలు ఇవ్వకుండా నగదు బదిలీ చేపట్టాలని కోరారు.బీసీరుణాలు, దళితబంధులాగా యాదవులకు నగదు బదిలీ చేపట్టి అకౌంట్‌లో జమ చేయాలని డిమాండ్ చేశారు.ఇతర కులాల వారికి ప్రభుత్వం ఇస్తున్న నగదు బదిలీని గొర్రెల పెంపకం దారులకు వర్తింపజేయాలన్నారు.ఈ సమావేశంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షులు కడెం లింగయ్య, జిల్లా ఉపాధ్యక్షులు కడారి లింగయ్య, జిల్లా సహాయ కార్యదర్శి కంచుగట్ల శ్రీనివాస్, గోపనబోయిన రవియాదవ్, బొల్లం సంజీవయాదవ్, గురువయ్య పాల్గొన్నారు.



నేలమర్రిలో తల్లిపాల వారోత్సవాలు

నవతెలంగాణ-మునగాల


మండలపరిధిలోని నేలమర్రి గ్రామ అంగన్‌వాడీ(1) సెంటర్‌లో శనివారం తల్లి పాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పది మంది గర్భిణీ స్త్రీలకు శ్రీమంతాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు సిడిపిఓ పారిజాత, సర్పంచ్ సోమయ్య, సెక్టార్ సూపర్ వైజర్ శ్రీలత, ఎఎన్ ఎం.శాంత, అంగన్‌వాడి టీచర్లు స్వరూపరాణి, నిర్మల, సునీత, పంచాయతీ కార్యదర్శి సంతోష్ పాల్గొన్నారు.

విద్యార్థుల భవితకు బంగారు బాట తొలిమెట్టు

నవతెలంగాణ-తుంగతుర్తి

ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న ప్రాథమిక స్థాయి విద్యార్థులకు పూర్తిస్థాయిలో చదవడం,రాయడం రావాలనే ఉద్దేశంతో విద్యాశాఖ ఆధ్వర్యంలో తొలిమెట్టు కార్యక్రమాన్ని రూపొందించి అమలు చేయడం జరుగుతుందని మండల విద్యాశాఖ అధికారి బోయిని లింగయ్య అన్నారు.శనివారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తొలిమెట్టు కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన మండల స్థాయి గణిత శిక్షణా ముగింపు కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.విద్యా ప్రమాణాలను పెంచడానికి ఉపాధ్యాయులందరూ కృషిచేసి మండలాన్ని ప్రథమ స్థానంలో నిలపాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల నోడల్ అధికారి ఎం.గురువయ్య, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కొండగడుపుల యాకయ్య, ఎమ్మార్పీలు గుండ్ల ఆంజనేయులు, కాంతరెడ్డి,ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.





నర్సయ్యకు నివాళులు

నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి పట్టణంలో మున్సిపల్ కంప్యూటర్ ఆపరేటర్ కేశగాని శంకర్ తండ్రి కేశగాని నర్సయ్య ఇటీవల మరణించడంతో అతని చిత్రపటానికి బీఆర్ఎస్ మండల అధ్యక్షులు సంకేపల్లి రఘునందన్‌రెడ్డి పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వీ జిల్లా కోఆర్డినేటర్ కల్లెట్లపల్లిశోభన్‌బాబు,నాయకులు బర్ల వెంకన్న, ఎండి షకీల్,మహేశ్వరం సందీప్‌నేత, నానిశ్రీనివాస్,నాని, కిషోర్‌రెడ్డి, పరుశరాములు, త్రిశూల్, దిలీప్, రమేశ్, రవి,రంజిత్, మహేష్, నరేష్,తదితరులు పాల్గొన్నారు.

పెయింటర్స్ యూనియన్ మండల కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-అడ్డగూడూర్

మండలకేంద్రంలో పెయింటర్స్ యూనియన్ కమిటీని బుధవారం మండలకేంద్రంలో సమావేశమై కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.మండలఅధ్యక్షునిగా సూరారం బాబుకుమార్, ఉపాధ్యక్షునిగా బాలెంల మహేందర్, కోశాధికారిగా మంద మహేష్, కార్యదర్శిగా గజ్జెల్లి బాబు, సహాయ కార్యదర్శిగా మందుల సోమన్నలను ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో ఉన్న ధరలు పాటిస్తూ వినియోగదారుల అనుగుణంగా ప్రతిఒక్కరూ పని చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సభ్యులు ఉపేందర్, బండి మహేష్, దేవానందం, రమేష్, నాగార్జున, సతీష్, నరేష్, నరేందర్, రవితేజ, పరశురాములు తదితరులున్నారు.

బ్యాంకుల సేవలు సద్వినియోగం చేసుకోవాలి

మోత్కూరు:ప్రజలు బ్యాంకుల ద్వారా అందే సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆర్థిక అక్షరాస్యత కేంద్రం జిల్లా కోఆర్డినేటర్ నాగరాజు అన్నారు.మోత్కూరు మండలం పనకబండ గ్రామంలో రిజర్వ్ బ్యాంక్ డిపాజిటర్ ఎడ్యుకేషన్ అండ్ అవేర్నెస్ ఫండ్ అండ్ సొసైటీ ఫర్‌సోషల్ ట్రాన్స్‌ఫర్మేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యతపై అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్యాంకులపై ఉన్న అభద్రతా భావాన్ని తొలగించుకోవాలని కోరారు. బ్యాంకుల్లో ఖాతా తెరిచే విధానం, రుణాలు పొందడం, సైబర్ క్రైమ్,ప్రధానమంత్రి సురక్ష, జీవన జ్యోతి బీమా యోజన ఇన్సూరెన్స్, డిపాజిట్ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సదస్సులో సర్పంచ్ బత్తిని తిరుమలేష్, ఎస్బీఐ, ఏపీజీవీబీ ఫీల్డ్ ఆఫీసర్లు నరేష్, నాగరాజు, అకౌంటెంట్ సత్యవర్షిణి, క్యాషియర్ నాగార్జున, కౌన్సిలర్స్ మహేష్, యుగంధర్ పాల్గొన్నారు.



మందకృష్ణ మాదిగకు ఘనసన్మానం

నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్

చౌటుప్పల్ మండలం పంతంగి గ్రామంపై నుండి ఖమ్మంజిల్లాకు వెళ్తున్న ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు మందకృష్ణ మాదిగకు ఎమ్మార్పీఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో శనివారం స్వాగతం పలికి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలో జరగబోయే విశ్వరూపం మహాసభకు దేశంలో ఉన్న మాదిగ బిడ్డలందరూ హాజరుకావాలని కోరారు.ఇప్పటివరకు దేశంలో సంఘం గానీ, పార్టీ గానీ నిర్వహించని స్థాయిలో ఎమ్మార్పీఎస్ విశ్వరూపం బహిరంగ సభ జరుగుతుందన్నారు.బహిరంగ సభకు మాదిగ ఉపకులాల వారంతా హాజరుకావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బోయ లింగస్వామి మాదిగ,పంతంగి గ్రామ శాఖ అధ్యక్షులు బోయ శ్రావణ్‌కుమార్, నాయకులు బోయ కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిని కలిసిన నర్సయ్యగౌడ్, హరిశంకర్

నవతెలంగాణ-ఆలేరుటౌన్

బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు,కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డిని భువనగిరి మాజీ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ బూరనర్సయ్యగౌడ్, బీజేపీ రాష్ట్ర నాయకులు సుదగాని హరిశంకర్‌గౌడ్ దేశ రాజధాని ఢిల్లీలో మంత్రిచాంబర్‌లో కలిశారు. శాలువాతో సన్మానించి పూలబొకేతో అందజేశారు.రాష్ట్ర రాజకీయ పరిస్థితుల గురించి చర్చించుకున్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు.



ఈవీఎం,వీవీప్యాట్‌పై అవగాహన

నవతెలంగాణ-ఆలేరురూరల్

మండలంలోని కొలనుపాక, రాఘవపురం, రాజానగరం, శ్రీనివాసపురం, పటేల్ గూడెం, గ్రామాలలో ఏపీఎం మీనా ఓటర్లకు ఈవీఎం, వీవీప్యాట్‌పై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ గంధమల్ల అశోక్, సర్పంచులు ఆరుట్ల లక్ష్మీప్రసాద్‌రెడ్డి, బక్కరాంప్రసాద్,వడ్ల నవ్య శోభన్‌బాబు, పులగం పద్మ యాదిరెడ్డి, సీసీ సరస్వతి,అంగన్వాడీ టీచర్లు,బీఎల్‌వోలు, వీఆర్‌ఏలు తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు గుణాత్మక విద్యను అందించాలి

నవతెలంగాణ-గుండాల

విద్యార్థులకు గుణాత్మక విద్యను అందించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని మండల విద్యాధికారి వి.శ్రీధర్ సూచించారు.శనివారం మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గణిత సబ్జెక్టు పై నిర్వహిస్తున్న శిక్షణలో భాగంగా ఆయన సందర్శించి మాట్లాడారు.ప్రతి ఉపాధ్యాయుడు విద్యాబోధనలో మెళకువలను పాటించాలన్నారు.విద్యార్థులలో గణితం అనే భయాన్ని పారదోలి చతుర్విధ ప్రక్రియలు విద్యార్థులు సాధించేలా కృషి చేయాలన్నారు.ఈ సమావేశంలో మండల నోడల్ ఆఫీసర్ కొండోజు శ్రవణ్‌కుమార్,ఆర్పీలు గుత్తాచిత్తరంజన్,నాగటి వెంకటేష్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రైతులకు రుణమాఫీ పట్ల హర్షం

నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్

సింగిల్ విండో కార్యాలయంలో చౌటుప్పల్ మండలంలోని 394 రైతులకు 1,20,2000 లక్షల రూపాయలను రుణమాఫీ చేసిన ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావుకు సింగిల్ విండో చైర్మెన్ చింతల దామోదర్‌రెడ్డి సమక్షంలో పాలకవర్గ సభ్యులు శనివారం ధన్యవాదాలు తెలిపారు. జమ ఖర్చులను పాలకవర్గ సభ్యులు ఆమోదం తెలిపారు. వరి కొనుగోళ్ల 15 సెంటర్ల నుండి 93 వేల రైతుల ఖాతాలో 52,60,000 లక్షల రూపాయలను జమ చేసిందన్నారు.సభ్యుల అనుమతితో స్వాములవారి లింగోటం గ్రామంలో గోదాం మరమ్మతు చేసి ఎరువులు అమ్మడం జరుగుతుందన్నారు. రైతుల అవసరాల నిమిత్తం సింగల్ విండో సొంత నిధుల నుండి 1,00,00000 రూపాయలు రైతులకు ఇవ్వడానికి తీర్మానం చేసింది. ఇద్దరు రైతులకు 13,40,000 లక్షల రూపాయలు ఇచ్చారు.సంఘం ఆధ్వర్యంలో సొంత గోదాం నిర్మాణం చేయాలని తీర్మానం చేశారన్నారు.ఈ సమావేశంలో పీఏసీఎస్ వైస్‌చైర్మెన్ చెనగోని అంజయ్యగౌడ్, సీఈవో రమేష్, డైరెక్టర్లు దుబ్బాక శశిధర్‌రెడ్డి, శ్రీశైలం, రూపమ్మ, సాయిలు, వెంకటయ్య పాల్గొన్నారు.

సీపీఐ సీనియర్ నాయకుడి మృతి

నవతెలంగాణ-రామన్నపేట



మండలంలోని కొమ్మాయి గూడెం గ్రామానికి చెందిన సీపీఐ సీనియర్ నాయకులు, గీత పనివారల సంఘం మండల నాయకులు కూనూరు ముత్తయ్య శనివారం అనారోగ్యంతో మృతిచెందారు. సీపీఐ ,గీత పనివారల సంఘం నాయకులు ఆయన భౌతికకాయాన్ని సందర్శించి, పార్టీ కండువాను కప్పి, పూలమాలలేసి నివాళులర్పించారు. ముత్తయ్య మరణం పార్టీకి,గీత పనివారల సంఘానికి తీరనిలోటన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఐ మండలకార్యదర్శి ఊట్కూరి నర్సింహ, గీత పనివారల సంఘం మండల అధ్యక్షులు గంగాపురం వెంకటయ్య, గీత పనివారల సంఘం నాయకులు బాలగోని మల్లయ్య, భగవంతం, రచ్చ యాదగిరి, శివరాత్రి సమ్మయ్య, పర్వా సుదర్శన్, ఎర్ర భిక్షపతి, కూనూరు లక్ష్మీనారాయణ, లగ్గోనియాదయ్య, కూనూరు సుధాకర్, చెరుకు శివరాజ్, బోయపల్లి మల్లేషం, ఆకిటి శంకర్,గిరుకల ఢిల్లీబాబు, తదితరులు పాల్గొన్నారు.

పాడి రైతుల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి



- డీసీసీబీ చైర్మెన్ గొంగిడి మహేందర్‌రెడ్డి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో పాడి రైతుల అభివృద్ధికి కృషి చేస్తుందని, ఉమ్మడి నల్లగొండ జిల్లా డీసీసీబీ చైర్మెన్ గొంగిడి మహేందర్‌రెడ్డి అన్నారు.ఆలేరు పట్టణంలో శనివారం దొంతిరి సోమిరెడ్డి గార్డెన్ ఆవరణలో మదర్‌డెయిరీ నార్మల్ చైర్మెన్ లింగాల శ్రీకర్‌రెడ్డి అధ్యక్షతన పాల ఉత్పత్తిదారుల సహకార సంఘాల పరిచయ వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పాడి రైతులకు గత ప్రభుత్వాలు ప్రోత్సాహకం అందించలేదన్నారు.మాట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో లీటర్ పాలకు రూ.3 చొప్పున ప్రోత్సాహకం అందిస్తున్నారని పేర్కొన్నారు.నార్మల్ చైర్మెన్ లింగాల శ్రీకర్‌రెడ్డి నేతృత్వంలో మదర్‌డెయిరీ దినదినంగా అభివృద్ధి చెందుతుందన్నారు.డెయిరీ చైర్మెన్ లింగాల శ్రీకర్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోనే పాడి రైతులకు మద్దతు ధర చెల్లించడంతో పాటు, పాల సేకరణలో ముందున్నామన్నారు.పరిచయ వేదికలో హాజరైన పాడి సంఘాల చైర్మెన్లు మాట్లాడుతూ పాడి రైతు మరణిస్తే రూ.10వేల చొప్పున ఆర్థికసహాయం అందేలా చూడాలని సభాముఖంగా కోరగ తదుపరి సమావేశంలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని చైర్మెన్ తెలిపారు.ఈ సమావేశంలో మదర్‌డెయిరీ డైరెక్టర్లు దొంతిరి సోమిరెడ్డి, ఏ.గాల్‌రెడ్డి, సీహెచ్. వెంకట్రాంరెడ్డి,కే.అలివేలు,జి.రామ్‌రెడ్డి, కే.పాండు, సంస్థ ఎండి బి.కృష్ణ, మేనేజర్ కృష్ణ చైతన్యమాజీ డైరెక్టర్లుకే.శ్రీశైలం, భిక్షపతి, ఇందిర, ఆలేరు,భువనగిరి, రాజపేట,రఘునాథపురం, బొందుగుల, మోత్కూరు, తుర్కపల్లి, వంగపల్లి పాల కేంద్రాల మేనేజర్లు, పాల సంఘాల చైర్మెన్లు, సభ్యులు పాల్గొన్నారు.

మన ఊరు-మనబడి పనులను పూర్తి చేయాలి

- అదనపు కలెక్టర్ వీరారెడ్డి

నవతెలంగాణ-భువనగిరిరూరల్



మన ఊరు- మనబడి కార్యక్రమంలో చేపట్టిన పనులను వేగంగా పూర్తిచేయాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జి.వీరారెడ్డి అధికారులను ఆదేశించారు.శనివారం కాన్ఫరెన్స్‌హాల్‌లో ఆయన విద్యాశాఖ, ఇంజనీరింగ్ శాఖల అధికారులతో సమావేశమై మనఊరు-మనబడి పనుల పురోగతిని, అలాగే కస్తూర్బాగాంధీ, మోడల్ స్కూల్స్, రెసిడెన్షియల్ స్కూళ్ళలో పరిస్థితులను సమీక్షించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో 12 అంశాలలో వసతుల కల్పన కోసం మనఊరు-మన బడి కార్యక్రమంలో మొదటి విడుతగా చేపట్టిన 251 స్కూళ్లలో 50 పాఠశాలల్లో అన్ని పనులు పూర్తయ్యాయన్నారు.మిగిలిన పాఠశాలల్లో కూడా పనులు వేగంగా చేపట్టాలని, చివరి దశలో ఉన్న పాఠశాలల్లో పనులను వెంటనే పూర్తి చేసుకోవాలని, పూర్తి చేసిన పనులకు సంబంధించిన బిల్లులను వెంటనే రికార్డు చేసి ఎఫ్‌టీఓ కోసం పంపాలన్నారు.పనులను సెప్టెంబర్ లోపు పూర్తి చేయాలని ఆదేశించారు.అనంతరం జిల్లాలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయాలు, మోడల్‌స్కూళ్ళు, రెసిడెన్షియల్ పాఠశాలల అడ్మిషన్ వివరాలు, వసతుల వివరాల గురించి తెలుసుకున్నారు.పాఠశాలల్లో ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే జిల్లా అడ్మినిస్ట్రేషన్ దృష్టికి తీసుకురావాలని తెలిపారు.విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యతతో కూడిన భోజనం వేడిగా అందించాలన్నారు.వారికిచ్చే వస్తువుల డేట్ ఎక్స్‌పైరీ కాకుండా చూడాలని, పాఠశాలల ఆవరణలు పరిశుభ్రంగా ఉండాలని, అంటు వ్యాధులు ప్రబలకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, 100శాతం ఫలితాలు వచ్చేలా విద్యాబోధన చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి నారాయణరెడ్డి, పంచాయతీరాజ్ కార్య నిర్వాహక ఇంజనీర్ వెంకటేశ్వర్లు, రోడ్లు భవనాల శాఖ కార్యనిర్వాహక ఇంజనీర్ శంకరయ్య, మిషన్ భగీరథ కార్య నిర్వాహక ఇంజనీర్ లక్ష్మణ్, ఈడబ్ల్యూఐడీసీ ఉపకార్యనిర్వాహక ఇంజనీర్ శివకుమార్, వివిధ ఏజెన్సీల ఉపకార్యనిర్వాహక ఇంజనీర్లు, సహాయ కార్యనిర్వాహక ఇంజనీర్లు, ఫీల్డ్ ఇంజనీర్లు, కేజీబీవీ ప్రత్యేక అధికారిణులు, ఆదర్శపాఠశాల ప్రిన్సిపాళ్ళు, వివిధయాజమాన్యాల గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ పాల్గొన్నారు.

రోడ్డు మరమ్మతులు చేపట్టాలి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగునర్సింహ

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

పోచంపల్లి మండలపరిధిలోని దేశ్‌ముఖ్ నుండి పిలాయిపల్లి జూలూరు వరకు రోడ్డు మరమ్మతులు చేపట్టాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ డిమాండ్ చేశారు.శనివారం పిల్లాయపల్లి గ్రామంలో గ్రామశాఖ సమావేశం అందలే యాదయ్య అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ్‌ముఖ్ గ్రామం నుండి పిల్లాయిపల్లి జూలూరు వరకు రోడ్డు గుంతలమయమై చాలా ప్రమాదకరంగా మారిందన్నారు.గుంతలు ఏర్పడడంతో వర్షాలు పడడంతో చాలా ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు.ఈ గ్రామాల నుండి మండల కేంద్రానికి వెళ్లాలంటే మూడు గ్రామాల ప్రజలు అనేక ఇబ్బందులు పడుతూ మండలకేంద్రానికి చేరుకుంటున్నారన్నారు .గుంతలమయమైన రోడ్లలో నీరు నిలిచి రోడ్డు సరిగ్గా కనిపించకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి రోడ్ల మరమ్మతులు చేపట్టాలని కోరారు.నిర్మాణం చేపట్టకుంటే పార్టీ ఆధ్వర్యంలో మూడు గ్రామాల నుండి ప్రజలను తీసుకొచ్చి ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు.అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో విఫలమైందని విమర్శించారు.ఈ సమావేశంలో గూడూరు అంజిరెడ్డి, సీపీఐ(ఎం) నాయకులు కోడూరు అంజిరెడ్డి, మండలకార్యదర్శివర్గసభ్యులు మంచాల మధు, గూడూరు బుచ్చిరెడ్డి, జ్యోతి, నాయకులు పత్తి భిక్షపతి, కాగు ఆంజనేయులు, పగిళ్ల లావణ్య, గంగిరెడ్డి శ్రీను,నర్సింహ, పాల్గొన్నారు.

ఇండోర్ స్టేడియం పనులు పూర్తి చేయాలి



- డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేశ్

నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ మున్సిపల్‌కేంద్రంలో ఇండోర్‌స్టేడియం నిర్మాణం పనులు పూర్తిచేసి క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వాలని డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేశ్ డిమాండ్‌చేశారు. శనివారం ఆ సంఘం మున్సిపల్ కమిటీ ఆధ్వర్యంలో ఇండోర్ స్టేడియాన్ని సందర్శించి, పరిశీలించి మాట్లాడారు.రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణస్థాయి క్రీడలను ప్రోత్సహించడంలో విఫలమైందన్నారు .గ్రామాల్లో అనేక మంది క్రీడా నైపుణ్యం కలిగిన మట్టిలో మాణిక్యాలు ఉన్నారని తెలిపారు. ప్రభుత్వం నుండి ప్రోత్సాహం ఉంటే మరింత ముందుకెళ్తారన్నారు.చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలో ఇండోర్ స్టేడియాన్ని బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఆర్భాటంగా 2019లో ప్రారంభించిందన్నారు. అప్పటి నుండి ఇప్పటి వరకు అడపాదడపా పనులు జరుగుతున్నాయన్నారు. కాంట్రాక్టర్ పనిని వదిలేసి మధ్యలోనే వెళ్లిపోవడం వల్ల వందల సంఖ్యలో సిమెంట్ బస్తాలు నేలపాలయ్యాయన్నారు. అసభ్యకర పనులకు ఇండోర్ స్టేడియం వేదికలాగా మారిందన్నారు. ప్రభుత్వానికి, స్థానిక ప్రజాప్రతినిధులకు చీమకుట్టినట్టు కూడా లేదని తెలిపారు. ఇట్టి విషయం మీద అనేకసార్లు వినతిపత్రాలు అందజేసినా దున్నపోతు మీద వాన పడినట్టు అధికారులు, ప్రజాప్రతినిధుల వైఖరి ఉందన్నారు. ఇండోర్ స్టేడియం పూర్తయితే మండలవ్యాప్తంగా అనేక మంది యువత క్రీడా నైపుణ్యం పెంచుకోవడానికి అవకాశం ఉందన్నారు.స్థానిక ఎమ్మెల్యే, మంత్రి దీనిపై దృష్టిపెట్టి ఇండోర్‌స్టేడియాన్ని పూర్తిచేసి మనుగడలోకి తీసుకురావాలని డిమాండ్‌చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు దేప రాజు, ఎమ్‌డి.ఖయ్యుమ్, మోహిన్ పాల్గొన్నారు.

లెర్నింగ్ పేపర్లు పంపిణీ

నవతెలంగాణ-ఆలేరు రూరల్

మహేంద్ర యువసేన ఆధ్వర్యంలో ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ చేస్తున్న సందర్భంగా మండలంలోని కొల్లూరు గ్రామంలో 50 మందికి ఉచిత లైసెన్సు లర్నింగ్ పేపర్లను యువతకు బీఆర్‌ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు వెంకట పాపిరెడ్డి శనివారం అందజేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ లైసెన్స్ కోసం అప్లై చేసుకోని వారంతా తొందరగా చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వైస్‌ఎంపీపీ గాజుల లావణ్య వెంకటేశ్, సర్పంచ్ కోటగిరి జయమ్మ, పాలసెంటర్ చైర్మెన్ దారా సురేష్,డైరెక్టర్ గంగరాజు రామకృష్ణ,ఉపసర్పంచ్ మహేందర్, గ్రామశాఖ ఉపాధ్యక్షుడు మధు, యువకులు రాజు, ఉపేందర్ ,పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

రైతులకిచ్చిన హామీలను కేంద్రం అమలు చేయాలి



నవతెలంగాణ-యాదగిరిగుట్ట

ఢిల్లీ రైతాంగ ఉద్యమ సమయంలో కేంద్ర ప్రభుత్వం రైతాంగానికి రాతపూర్వకంగా రాసిచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మూడ్ శోభన్ డిమాండ్ చేశారు. రైతులకు అనుకూలంగా ప్రధాని ఫసల్ బీమా పథకాన్ని సవరించాలని కోరారు. రైతుల డిమాండ్ల సాధన కోసం మరో ఉద్యమాన్ని చేపట్టనున్నట్లు ప్రకటించారు. ఎస్‌కేఎం జాతీయ కమిటీ పిలుపు మేరకు ఈనెల 11న సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో 'రాష్ట్ర సదస్సు' నిర్వహించనున్నట్లు తెలిపారు. శనివారం యాదగిరిగుట్ట అండల్ సదనంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ సమావేశం సంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కనీస మద్దతు ధరల చట్టం తీసుకురావాలనీ, విద్యుత్ సవరణ బిల్లు-2020ను రద్దు చేయాలనీ, రైతుల రుణాలను మాఫీ చేసి, రుణ విమోచన చట్టాన్ని తీసుకురావాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతు ఉద్యమ సమయంలో రైతులపై నమోదు చేసిన కేసును తక్షణమే ఎత్తి వేయాలన్నారు. రైతు సంఘంను మరింత బలోపేతం చేసి, రైతాంగ సమస్యలపై పోరాటం చేస్తామని తెలిపారు. ప్రధాని మోడీ రైతాంగానికి లిఖితపూర్వకంగా రాసిచ్చిన హామీలను అమలు చేసే వరకు ఉద్యమిస్తామన్నారు. రాబోయే 2024 ఎన్నికల్లో కేంద్రంలోని బీజేపీని ఓడిస్తామని హెచ్చరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి పెంచి, రైతాంగ సమస్యలను పరిష్కరించేలా పోరాటం చేస్తామన్నారు. అర్హులైన పోడు రైతులందరికీ పట్టాలివ్వాలన్నారు. కౌలు రైతులను గుర్తించి, వారికి బ్యాంక్ రుణాలు అందేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.అధిక వర్షాల వలన రాష్ట్రంలో 16లక్షల ఎకరాలలో పంటలు దెబ్బతిన్నాయని, ఆహార పంటలకు ఎకరాకు రూ.10 వేలు, వాణిజ్య పంటలకు ఎకరాకు రూ. 20 వేలు పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ధరణి పోర్టల్‌లోని లోపాలను సవరించాలని కోరారు.ఈ సమావేశం లో తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి మాటూరు బాలరాజ్ గౌడ్ రాష్ట్ర కమిటీ సభ్యుడు మంగ నరసింహులు ,బూరుగు కృష్ణారెడ్డి ,చీరిక అలివేలు, దూడ యాదిరెడ్డి, కోట రామచంద్రారెడ్డి ,దోడ యాదిరెడ్డి ,కందాడి సత్తిరెడ్డి ,ఆనంద్ రాకల శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు.

ప్రధాని మోడీని కలిసిన ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

నవతెలంగాణ-ఆలేరుటౌన్



జాతీయ రహదారి 65పై మల్కాపూర్ నుంచి విజయవాడ వరకు గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవేని ఏర్పాటు చేయాలని కోరుతూ ప్రధాని నరేంద్రమోడీని, భువనగిరి పార్లమెంట్ సభ్యులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఢిల్లీలో శనివారం వినతిపత్రం అందజేశారు. హైదరాబాద్ నుండి విజయవాడ మధ్య ఉన్న జాతీయ రహదారి 65 తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలను కలిపే అత్యంత రద్దీ రోడ్డు,ప్రస్తుతం ఎన్.హెచ్ 65 రహదారిని 6 లేన్లుగా మారుస్తున్నారు.ఎల్బీనగర్ నుంచి మల్కాపూర్ వరకు 6 వరుసల పనులు జరుగుతున్నాయని 44 కిలోమీటర్ల వరకు పనులు చేయనున్నారు.రోజురోజుకీ ఈ రోడ్డుపై వాహనాల సంఖ్య పెరుగుతోందని,ప్రజా ప్రయోజనగాల దృష్ట్యా ఈ రోడ్డును అప్ గ్రేడ్ చేయాల్సిన అవసరం ఉందని,మల్కాపూర్ నుంచి విజయవాడ వరకు ప్రస్తుత హైవేకు సమాంతరంగా గ్రీన్ ఫీల్డ్ ఎక్స్ ప్రెస్ వే నిర్మించాలని ప్రధానికి తెలియజేశారు.హైదరాబాద్ -విజయవాడ మార్గంలో ఉన్న ట్రాఫిక్ రద్దీని దృష్టిలో పెట్టుకుని ఈ ప్రాజెక్టు మంజూరు చేయాలని కోరారు. హైదరాబాద్-విజయవాడలను కలిపే రహదారిలో 17 బ్లాక్ స్పాట్ ల మరమ్మతు అంశంపై మరింత దృష్టి పెట్టాలని చెప్పారు. పాలు అంశంల పై మోడీ సానుకూలంగా స్పందించారన్నారు

ఆలేరును రెవెన్యూ డివిజన్‌గా చేయాలని

- అసెంబ్లీలో ప్రభుత్వ విఫ్ గొంగిడి సునీత

నవతెలంగాణ-ఆలేరుటౌన్



ఆలేరును రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలని కోరుతూ రాష్ట్ర ప్రభుత్వ విప్,ఆలేరు శాసన సభ్యురాలు హైదరాబాదులో శనివారం జరిగిన అసెంబ్లీ సమావేశంలో ప్రసంగించారు.ప్రతిపాదనలు పంపారు.శాసనసభ స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డికి, రాష్ట్ర ఐటీ పురపాలక శాఖ మంత్రి కేటీఆర్‌లకు ఆ ప్రతులను అందజేశారు.ఆలేరును రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ఏర్పాటు చేయాలని గతంలోనే ప్రతిపాదనలు పంపించామన్నారు.కలెక్టర్ ఆలేరును ప్రత్యేక రెవెన్యూ డివిజన్ చేయడానికి నివేదికను ప్రభుత్వానికి అందజేశారని గుర్తు చేశారు.వెంటనే ఆలేరును రెవెన్యూ డివిజన్ చేయాలని స్పీకర్ కోరారు.ప్రస్తుతం భువనగిరి డివిజన్ 12 మండలాలతో, కాళేశ్వరం ప్రాజెక్టు ల్యాండ్ యాక్సెప్ట్, వైటీడీఏ పనులతో అసౌకర్యంగా ఉందన్నారు.నిత్యం వీఐపీలతో యాదాద్రి దేవస్థానంలో ప్రోటోకాల్ కోసం సమయాన్ని వెచ్చించాల్సి వస్తుందన్నారు.పరిపాలన సౌలభ్యం కోసం ఆలేరును రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.



ఎస్‌బీఐ ఏటీఎంను తిరిగి పునరుద్ధరించాలి

రామన్నపేట:రామన్నపేట పట్టణ ప్రజలకు అందుబాటులో ఉన్న ఎస్‌బీఐ ఏటీఎంను తొలగించడం సరికాదని వెంటనే తొలగించిన చోటనే ఏర్పాటు చేయాలని, పునరుద్ధరించాలని ఎంపీటీసీ-2 యం.డి రెహాన్ ఎస్‌బీఐ అధికారులను కోరారు. శనివారం ఈ మేరకు స్థానిక ఎస్‌బీఐ బ్రాంచి మేనేజర్‌కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని వివిధ గ్రామాల నుండి రామన్నపేట పట్టణకేంద్రానికి వచ్చే ప్రజలకు, వ్యాపారులకు, ఉద్యోగస్తులకు, ,విద్యార్థులకు ఎస్‌బీఐ బ్యాంకు పట్టణ మధ్యలో ఉండడం వల్ల అందరికీ అందుబాటులో ఉండేదన్నారు. 50, 60 ఏండ్లుగా సేవలందించిన భవనం పాతదైందని,ఇటీవల ఊరు చివరకి మార్చారన్నారు.ఎస్‌బీఐ ఏటీఎం పట్టణంలోని సుభాష్ రోడ్డులో అందరికీ అందుబాటులో ఉండేదని, ప్రస్తుతం ఆ ఏటీఎంను నూతన బ్యాంకు కార్యాలయంలోకి తరలించడం ద్వారా అందరూ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.బస్టాండ్ నుండి అర కిలోమీటర్ దూరంలోనే ఉన్న పాత ఏటీఎంను ప్రస్తుతం 1.5 కిలోమీటర్ దూరం తీసుకెళ్లారని ఆరోపించారు.తద్వారా ఆర్థిక అవసరాలు తీర్చుకోవడం ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదన్నారు.వెంటనే బ్యాంక్ అధికారులు స్పందించి ప్రజలందరికీ అందుబాటులో ఉండేలా ఏటీఎంను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు.

వృద్ధులకు చేతికర్రలు పంపిణీ

ఆలేరుటౌన్ : ఆలేరు గోపాలక సంఘంపరిధిలోని బహుదురుపేటలో శనివారం ఆరుట్ల ఫౌండేషన్ చైర్మెన్ సుశీలదేవి ఆధ్వర్యంలో వృద్ధులకు చేతికర్రలుపంపిణీ చేశారు.ఆరుట్ల కమలాదేవి రామచంద్రారెడ్డిలను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు.ఎమ్మెల్యేగా, ఎంపీగా,ప్రజాప్రతినిధులుగా వారు చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. తెలంగాణ సాయిధ పోరాటంలో వారు చేసిన కృషి మరువలేనిదన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా నాయకులు చెక్క వెంకటేశ్, కె.నర్సింహ, పల్లెబుజ్జయ్య, శేఖర్ పాల్గొన్నారు.



పసిపిల్లల భద్రతకు భరోసా ఏది?

నవతెలంగాణ-భువనగిరి

పసిపిల్లల భద్రత, పిల్లల హక్కులను కాపాడుటలో పాలకులకు, అధికారులకు చిత్తశుద్ధి లేదని పిల్లల హక్కుల సంఘం నాయకులు కొడారి వెంకటేష్ ఆరోపించారు.శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు.శనివారం మధ్యాహ్నం ఒంటిగంట ప్రాంతంలో జిల్లా కేంద్రంలోని బాబు జగ్జీవన్‌రామ్ భవనం ఎదురుగా(శిల్పాహోటల్ పక్కన) అప్పుడే పుట్టిన పసిపాపను, కసాయి తల్లిదండ్రులు వదిలిపోయారని,ఆ శిశువును కుక్కలు కొరికి తిన్న సంఘటన సభ్య సమాజానికి సిగ్గుచేటన్నారు.శిశువును వదిలివేయాలి అనుకున్న తల్లిదండ్రులు అంగన్వాడీ కేంద్రాల్లో అప్పగిస్తే బాగుండేదన్నారు.కలెక్టర్, జిల్లా బాలల సంరక్షణ అధికారులు, జిల్లా వైద్యాధికారులు సంయుక్తంగా 2020 జులై 26 న "సర్కారు ఊయల" ను జిల్లా కేంద్రం లోని ఆసుపత్రి లో ప్రారంభించి, ముచ్చటగా మూడు రోజుల్లో మూసివేసారని ఆరోపించారు. జిల్లా వ్యాప్తంగా ఇలాంటి సంఘటనలు వెలుగులోకి వస్తున్నా అధికారులు,పాలకులు పట్టించుకోవడం లేదని ఆయన అన్నారు . గతంలో తుర్కపల్లి మండల పరిధిలోని వేల్పల్లి వెంకటాపురం అడవి ప్రాంతంలో శిశువును వదిలి వెళ్ళారని, ప్రస్తుతం జిల్లా కేంద్రంలో మిట్ట మధ్యాహ్నం ప్రభుత్వ ఆసుపత్రి సమీపంలో మరో సంఘటన చోటుచేసుకోవడం విచారకరమని తెలిపారు.జిల్లాలోని బాలల హక్కులు కాపాడుటకు, పసి పిల్లలు రక్షణకు, మరియు వీధి బాలల హక్కుల పరిరక్షణ కోసం నూతనంగా వచ్చిన కలెక్టర్ ప్రత్యేక పాలసీని అమలుచేయాలని కోరారు. ప్రభుత్వ ఆసుపత్రిలో, అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో,శిశుగృహ, బాలసదనం లలో "సర్కారు ఊయల" ను ఏర్పాటు చేయాలని, ప్రజలకు అవగాహన కల్పించాలని, ప్రభుత్వ,ప్రయివేట్ ఆస్పత్రిలో డాక్టర్లకు, సిబ్బందికి కౌన్సెలింగ్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.జిల్లాలోని బాలలందరికీ జీవించే హక్కు, రక్షణ పొందే హక్కు, అభివృద్ధి చెందే హక్కు, భాగస్వామ్యం హక్కులు అందేవిధంగా పాలకులు, ప్రభుత్వ అధికారులు కృషి చేయాలని డిమాండ్ చేశారు.

ధర్మార్జున్ ప్రజా ఆశీర్వాద యాత్రను విజయవంతం చేయండి

నవతెలంగాణ-ఆత్మకూరుఎస్

తెలంగాణ జాతిపిత జయశంకర్ సార్ జయంతి ఆగస్టు6 నుండి తెలంగాణ జన సమితి సూర్యాపేట నియోజకవర్గ ఇన్‌చార్జి ధర్మార్జున్ అసెంబ్లీ ఎన్నికల్లో తనను ఆశీర్వదించాలని కోరుతూ చేపట్టిన యాత్రను జయప్రదం చేసి సూర్యాపేట నియోజకవర్గ ప్రజలు ఆశీర్వదించాలని ఎన్నికల్లో అండగా నిలబడాలని విద్యార్థిజన సమితి జిల్లా అధ్యక్షుడు బొమ్మగాని వినయ్‌గౌడ్ కోరారు. యాత్రను విజయవంతం చేయాలని కోరుతూ శనివారం స్థానిక మండలకేంద్రంలోని ఎక్స్‌రోడ్డులో పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు యాకుబ్‌రెడ్డి, మధు,నితిన్, రాంబాబు, జాని, వినయ్, సాగర్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

హత్యాయత్నానికి ప్రయత్నించిన నిందితుల అరెస్టు

నవతెలంగాణ-నేరేడుచర్ల

నేరేడుచర్ల పట్టణ పరిధిలో హత్యాయత్నానికి ప్రయత్నించిన నిందితులను పోలీసులు శనివారం అరెస్టు చేశారు.ఎస్సై పరమేశ్ వివరాలు వెల్లడించారు.03.08.2023 గురువారం రాత్రి అందజ 10 గంటల సమయం లో వేముల మధు బాబు తండ్రి మరియన్న రామాపురం, నేరేడుచర్లటౌన్‌ను చెందిన వాడు తన స్నేహితులతో కలిసి బస్టాండ్,హుజూర్నగర్ రోడ్ నేరేడుచర్ల నందు టిఫిన్ చేయుటకు వెళ్ళగా, అక్కడ రామాపురం కి చెందిన చందమల్ల నవీన్ మరియు అతనికి సంబందించిన మణి అను వారు అక్కడ వేరే వాళ్ళతో గొడవ పడుతుండగా, మధు బాబు అట్టి గొడవ ఆపడానికి వెళ్ళగా, నవీన్ మరియు మణి ఇద్దరు కలిసి మధు తో గొడవ పడి నవీన్ వెనుక నుండి గట్టిగా పట్టుకొని , మణి తన వద్ద ఉన్న కత్తి తో ఛాతి మీద ఎడమ వైపు మరియు ఎడమ మొచితి పై కత్తి తో పొడిచి చంపటానికి ప్రయత్నించినారు.అక్కేడే ఉన్న మధు స్నేహితులు అతన్ని కాపాడి హాస్పిటల్ కి పంపించినారు. మధు మరియు మణి కత్తి తో దాడి అక్కడి నుండి పారిపోయినారు. తొగర్రాయి వద్ద వారిని పట్టుపడి చెసీ వారిపై కేసు నమోదు చేసి వారిని రిమాండ్ నిమిత్తం హుజూర్ నగర్ కోర్టుకి పంపినట్లు తెలిపారు . అలాగే రాత్రి 10 గంటలకి షాప్ లు అన్నింటికీ కూడా మూసి వేయాలని ఎలాంటి అవాంఛనీయ ఘటన జరిగిన వెంటనే 100 కి కాల్ చెసీ తెలపాలని కోరారు.

జీపీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ-అర్వపల్లి

మండలకేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఎదుట జీపీ కార్మికుల సమ్మెకు శనివారం ఎంసీపీఐ తుంగతుర్తి డివిజన్ ఇన్‌చార్జి ఈదుర వీరపాపయ్య మద్దతు తెలిపారు.ఈ కార్యక్రమంలో జీపీ కార్మికులు కృష్ణయ్య, యాదగిరి, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

మోతె: గ్రామపంచాయతీ కార్మికులు మండల పరిషత్ కార్యాలయం ముందు చెవిలో పూలు పెట్టుకుని నిరసన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు చిట్యాల రవిచంద్ర, సంఘం మండల ఉపాధ్యక్షులు ఐతపోయిన పరుశరాముడు, కార్యదర్శి నవిలా నాగరాజు, గౌరవ సలహాదారుడు జలగం తిరుపతయ్య,టి.అక్కులయ్య, పొడపంగి లక్ష్మీనారాయణ, కొత్త వీరారెడ్డి,నాగమణి, శాంత పాల్గొన్నారు.

మఠంపల్లి:గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు బచ్చలకూరి బాబు అన్నారు. శనివారం గ్రామపంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మెకు మద్దతు ప్రకటించి మధ్యాన్న భోజనం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 31 రోజులగా సమ్మె చేస్తుంటే ప్రభుత్వంలో కదలిక లేకపోవడం చాలా దురదృష్టకరం అన్నారు. వెంటనే కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

గ్రామపంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మె శనివారంకు 31 వరోజుకు చేరింది. పి ఏ సి యస్ అధ్యక్షుడు జవాజీ రామచంద్రయ్య సమ్మెకు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీ ఐటీయూ జిల్లా కమటి సభ్యుడు సయ్యద్ రన్మియ, ఇంటి రవి, మోతిలాల్, యం. మైసయ్య నరసింహారెడ్డి, గురువారెడ్డి, సంతోష, నిర్మల, విజయ, శ్రీను సామెల్, బాలశౌరి తదితరులు పాల్గొన్నారు.

పెన్‌పహాడ్ : జిపి కార్మికుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని జిపి కార్మికుల జిల్లా అధ్యక్షులు ధనియాకుల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఎదుట కార్మికులు తమ డిమాండ్ల పరిష్కారం కోసం చేస్తున్న సమ్మె శనివారం 31వ రోజుకు చేరుకుంది. ఈ కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షుడు రణపంగ వెంకన్న, కార్మికులు శౌరిబాబు, గుగ్గిళ్ళ ఏడుకొండలు, రవి, నరసయ్య, సత్యం, గోపాల్, బాలాజీ, లక్ష్మణ్, శ్రీను, శ్యామ్, వీరస్వామి పాల్గొన్నారు.



మఠంపల్లిలో..



హుజూర్‌నగర్‌లో..



మోతెలో...



మునగాలలో...

మునగాల : గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించే విధం గా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని తిమ్మారెడ్డి గూడెం సర్పంచ్ బూసిపెల్లి శ్రీనివాస్‌రెడ్డి కోరారు. శనివారం సమ్మె చేస్తున్న కార్మికుల శిభిరాన్ని సందర్శిం చి మద్దతు తెలిపి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం, జీపీ జిల్లా ఉపాధ్యక్షురాలు బండారు గురమ్మ, మండల నాయకులు ఎల్.నాగార్జున, ఎం.వెంకన్న, ఎం.రాజేష్, వసరం, బీ.పరుషురాములు, ఎం.ముత్తయ్య, గోపయ్య, ఎస్.గోపిరెడ్డి, టి.రమేష్, బిక్షం, రఘు, వెంకటేష్, రాజు, సీతారాములు, విమల, నాగేంద్ర, రేణుక, పాల్గొన్నారు.

హుజూర్‌నగర్ టౌన్ : గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె పట్ల ప్రభుత్వం పట్టువీడి వెంటనే వారి సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు శీలం శ్రీను, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పోసనబోయిన హుస్సేన్ అన్నారు. శనివారం స్థానికంగా పంచాయతీ కార్మికుల దీక్ష శిబిరం వద్ద కార్మికులకు సంఘీభావం తెలిపే అస్వస్థతకు గురైన కార్మికురాలికి చికిత్స చేయించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికుల మండల అధ్యక్ష, కార్యదర్శులు ఎస్‌కే.అసన్ మియా, వీరారెడ్డి, మైసయ్య, సైదులు, మదార్, నాగరాజు, సరిత, ఎల్లమ్మ, కాశయ్య వెంకటి, మల్లికార్జున్, వెంకటేశ్వర్లు, భూపాల్, నాగరాజు, సైదులు ,సూర్యనారాయణ, అంజిబాబు తదితరులు పాల్గొన్నారు.

కోదాడరూరల్:తమ న్యాయమైన డిమాండ్ల కోసం గ్రామపంచాయతీ కార్మికులు తమ సమస్యలు పరిష్కరించాలని ఉరితాలతో వినూత్న రీతిలో శనివారం నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా
సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు రాధాకృష్ణ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పూసపాటి ముత్తయ్య, ఉపాధ్యక్షులు రామారావు, మండల కార్యదర్శి లింగయ్య, కరీం, కొండలు, బాబు, లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.

తల్లిపాలే పిల్లలకు ఆరోగ్యం

నవతెలంగాణ-చౌటుప్పల్

తల్లిపాలతోనే పిల్లలకు సంపూర్ణ ఆరోగ్యం చేకూరుతుందని డాక్టర్ జయంత్ తెలిపారు. శనివారం చౌటుప్పల్ మున్సిపల్‌పరిధిలోని లింగారెడ్డిగూడెం గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎంపీహెచ్‌ఎ ఎం.ప్రవీణ్‌రెడ్డి, సూపర్‌వైజర్ శోభ, ఏపీఎం రాజు, అంగన్‌వాడీ టీచర్ జయలక్ష్మీ, ఆయా లక్ష్మీ పాల్గొన్నారు.

కొనసాగుతున్న మండల దీక్ష

నవతెలంగాణ-రాజపేట

రాజపేట మండలంలోని రఘునాథపురం గ్రామాన్ని మండలం ఏర్పాటు చేయాలని ప్రభుత్వం వెంటనే గెజిట్ ను విడుదల చేయాలని కోరుతూ చేస్తున్నారు నిరాహార దీక్ష శనివారం నాటికి 361 వ రోజుకు చేరింది. ఈ దీక్షకి చల్లూరి చిన్న పోచయ్య గంధమల్లవెంకటేశం, ఎలగందులశ్రీనివాస్, చెన్ననర్సింగరావు బల్లనరహరి కటకంనగేష్, కటకంశివ ,పల్లపుశ్రీనివాస్, మహేశ్వరంరామచంద్రం, శ్యామలాభాస్కర్ , కటకంప్రశాంత్ గోళికిరన్, కటకంగణేష్, గణపురంనర్సింహులు, ఆడెపుశ్రీశేలం మద్దతు తెలివి సంఘీభావం ప్రకటించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ గాడి పల్లి శ్రవణ్, ఎంపీటీసీ బుడిగే రేణుక పెంటయ్య గౌడ్, ఉపసర్పంచ్ పల్లె ప్రవీణ్, మాజీ సర్పంచ్ నరేందర్, సిద్ధిరాములు తదితరులు పాల్గొన్నారు.



మణిపూర్ సంఘటనపై క్రైస్తవుల శాంతిర్యాలీ

నవతెలంగాణ-భువనగిరి

భువనగిరి పట్టణంలో పాస్టర్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో మణిపూర్‌లో జరిగిన సంఘటనపై దారుణంగా ఖండిస్తూ పాస్టర్లు సంఘ పెద్దలు, వల్లూరి జాన్ ప్రసాద్ ఆధ్వర్యంలో శనివారం శాంతి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి కొండమడుగు దినకర్, జాన్‌లు మాట్లాడుతూ మణిపూర్ ఘటనలను ప్రతి ఒక్కరు ఖండించాలని విజ్ఞప్తి చేశారు ఈ దేశములో విభిన్న మతాలు విభిన్న సంస్కృతి సాంప్రదాయాలు ఉన్నాయన్నారు.ర్యాలీకి అనంతరం జరిగిన సభకు ప్రమోద్ కుమార్ జహంగీర్ స్టాండ్లీ వైఎస్ఆర్‌సీపీ అథర్ సంఘీభావం ప్రకటించి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో పాల్‌రాజ్, అరుణ్ సుధాకర్ తిప్పిలి, జయప్రకాష్ డానియల్, సైమన్ జాన్సన్, సంజీవ, స్టాండ్లీ, సుదర్శన్, జాన్ మత్తయి, పీటర్ బాబు, సుధాకర్, బ్రదర్ రమేష్, శాంతి ర్యాలీ పాస్టర్ రమ్మను సువర్ణ పద్మ సరోజ ప్రేమ సరిత ఆయా సంఘాల ప్రతినిధులు , ప్రమోద్‌కుమార్, జహంగీర్,వైఎస్ఆర్‌సీపీ అథర్ పాల్గొన్నారు.

విద్యార్థికి సన్మానం

నవతెలంగాణ-పెద్దవూర

మండలం కేంద్రంలోని శాంతినికేతన్ ఉన్నత పాఠశాల పెద్దవూర గ్రామానికి చెందిన ఊరే వెంకన్న కుమారుడు తరుణ్ విద్యార్థినిపై చదువులకు యూఎస్ఏ వెళుతున్న సందర్భంగా విద్యనభ్యసించిన చిన్ననాటి పాఠశాల శాంతినికేతన్ గురుకుల పాఠశాలలో శనివారం జెడ్పీ మాజీ వైస్ ఛైర్మెన్ కర్నాటి లింగారెడ్డి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా లింగారెడ్డి మాట్లాడుతూ పేద కుటుంబంలో జన్మించి ఎంతో కష్టపడి లక్ష్యాన్ని సాధించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఉన్నత చదులకు అమెరికా వెళుతుండడం అభినందనీయమన్నారు. ఇంకా ఉన్నత చదువులు చదివి దేశానికి పేరు ప్రతిష్టలు తీసుక రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రామావత్ శంకర్ నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపల్లి చంద్ర శేఖర్‌రెడ్డి, కార్యదర్శి డాకునాయక్, పాఠశాల ప్రిన్సిపాల్ నడ్డి ఆంజనేయులు, కోట అంజి, శోభన్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

ఎంపీటీసీకి ట్రీట్‌మెంట్ చేయించిన రంజిత్‌యాదవ్

నవతెలంగాణ-పెద్దవూర

పెద్దవూర మండల ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు పులిమల కృష్ణారావుకు గత 2021 ఆగస్టు 19 న పక్షవాతం వచ్చింది. అప్పటి నుండి శ్రేయోభిలాషుల దీవెనలతోటి కోలుకోవటం జరిగింది. కానీ ఈమధ్య మళ్లీ పక్షవాతం వచ్చే విధముగా కొన్ని సూచనల ద్వారా ఇబ్బందికరంగా ఉండగా బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మన్నెం రంజిత్ యాదవ్ పెద్ద మనసుతో శనివారం సికింద్రాబాద్ యశోద హాస్పటల్లో అన్ని టెస్టులు చేయించి దగ్గర ఉండి డాక్టర్ ద్వారా అన్ని మందులు ఇచ్చి ఒక నెల రోజుకు సరిపోను ట్రీట్మెంట్ అందిచారు. ఈ సందర్భంగా మన్నెం రంజిత్ యాదవ్‌కు ధన్యవాదాలు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

నవతెలంగాణ-మర్రిగూడ

రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందిన సంఘటన శుక్రవారం సాయంత్రం మర్రిగూడ మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ సమీపంలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం వెళితే మర్రిగూడ మండలం ఎరగండ్లపల్లి గ్రామానికి చెందిన సిలువేరు ముత్తయ్య దంపతులు నాంపల్లి మండలం లింగోటం గ్రామానికి వెళ్లి తిరిగి తమ స్వగ్రామానికి ద్విచక్ర వాహనపై వస్తున్నారు. ఈ క్రమంలో మర్రిగూడ మండల పోలీస్ స్టేషన్ సమీపంలో ఉన్న హెచ్‌పీ పెట్రోల్ బంక్‌లో పెట్రోల్ పోయించుకోని రోడ్డు ఎక్కుతున్న సమయంలో మాల్ నుండి అతివేగంగా వస్తున్న డీసీఎం వాహనం ఢీకొనడంతో ముత్తయ్య దంపతులకు తీవ్ర గాయాలయ్యాయి. పరిస్థితి విషమంగా ఉండటంతో హైదరాబాద్ ఆస్పత్రికి తరలించారు. శనివారం ఉదయం తెల్లవారుజామున ముత్తయ్య భార్య పుల్లమ్మ (58) మృతి చెందినట్టు ముత్తయ్య కుమారుడు నరసింహ తెలిపారని, నరసింహ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై కే.రంగారెడ్డి తెలిపారు.

ఎంపీపీపై అవిశ్వాసం వాయిదా

నవతెలంగాణ-మర్రిగూడ

.ఎంపీపీ మెండు మోహన్‌రెడ్డిపై అవిశ్వాసాన్ని కోరుతూ గత నెల 10 తేదీన మర్రిగూడ మండలంలోని 8 మంది మెజార్టీ ఎంపీటీసీలు దేవరకొండ ఆర్డీఓ శ్రీరాములకు తీర్మాన పత్రాన్ని అందజేశారు. పరిశీలించిన అధికారులు అవిశ్వాసానికి ఆగస్టు 5 ఎంపీడీవో కార్యాలయంలో హాజరు కావలసిందిగా ఎంపీటీసీలకు నోటీసులు జారీ చేశారు. కాగా అవిశ్వాసానికి సవాల్ చేస్తూ ఎంపీపీ కోర్టును ఆశ్రయించారు. ఆగస్టు 9 వరకు అవిశ్వాసాన్ని వాయిదా వేయవలసిందిగా కోర్టు స్టే ఇచ్చిందని, కోర్టు తీర్పు ప్రకారం శనివారం జరగాల్సిన అవిశ్వాసపు సమావేశాన్ని వాయిదా వేస్తున్నట్లు ఆర్డీవో ఆదేశాల మేరకు ఎంపీపీతో సహా 10 మంది ఎంపీటీసీలకు నోటీసులు జారీ చేసామని ఎంపీడీవో జే. వెంకటేశ్వరరావు తెలిపారు.

అక్రమ అరెస్టుతో ఉద్యమాన్ని ఆపలేరు

నవతెలంగాణ-తిరుమలగిరిసాగర్

అక్రమ అరెస్టుతో ఉద్యమాన్ని ఆపలేరని యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు మేరావత్ ముని నాయక్ అన్నారు. ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర కమిటీ శనివారం రాష్ట్రవ్యాప్తంగా గ్రూప్ -2 పరీక్షలు వాయిదా వేయాలని అసెంబ్లీ ముట్టడి పిలుపు ఇచ్చిన సందర్భంగా నాగార్జున సాగర్ నియోజకవర్గ ఎన్ఎస్ యుఐ నాయకులను, యువజన కాంగ్రెస్ నాయకులను తిరుమలగిరి సాగర్ పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు మేరావత్ ముని నాయక్ మాట్లాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇస్తానని మోసం చేసి నేటికీ ఎక్కడ ఇచ్చిన దాఖలేవని ప్రభుత్వం పై ధ్వజమెత్తారు. అరెస్టు అయిన వారిలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు అనుముల అంజి, ప్రధాన కార్యదర్శి బొమ్మ సాయి, మండల యువజన కాంగ్రెస్ నాయకులు ధరావత్ హరినాయక్, కూటాల శివ, హనుమంతు నాయక్, దగ్గే సాయి, నాగెండ్ల భాస్కర్‌రెడ్డి, ప్రశాంత్ తదితరులు ఉన్నారు.

చాడా కిషన్‌రెడ్డి జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి చాడ కిషన్‌రెడ్డి జన్మదిన సందర్భంగా శనివారం పట్టణంలోని నాగార్జున కాలనీలో గల ఆయన నివాసం వద్ద బీఆర్ఎస్, బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థి విభాగం నాయకుడు కంచర్ల శ్రవణ్‌గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా గజమాలతో సత్కరించి వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పలువురు నాయకులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఊర సత్యనారాయణరెడ్డి, లతీఫ్, వెంకటాచారి, వెంకటాద్రి, దాసరి వెంకన్న, మల్లేష్, అంజయ్య, ముస్తఫా, సతీష్ గౌడ్, మండలి పరమేష్, విద్యార్థి నాయకులు కంచర్ల శ్రవణ్ గౌడ్, కొండాపురం అరుణ్, ప్రభాకర్ రెడ్డి, పరమేష్, నాగుల సన్నీ, పవన్, చింటు, లింగస్వామి, తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదకరంగా రోడ్డు



నవతెలంగాణ-నాంపల్లి

నాంపల్లి మండల కేంద్రం నుండి చండూరు వెళ్లే రహదారిలో జాన్ తండా స్టేజి వద్ద నుండి జాన్ తండా గ్రామపంచాయతీ లోని తూర్పు తండా వరకు ఒక కోటి 25 లక్షల రూపాయల వ్యయంతో మంజూరైన తారు రోడ్డు నిర్మాణం పనులు అర్థాంతరంగా నిలిచిపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మునుగోడు ఉప ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు జనవరి నెలలో మునుగోడు శాసనసభ్యులు కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి తారు రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. రహదారి నిర్మాణం చేస్తున్న కాంట్రాక్టర్ పనులు చేపట్టిన సమయంలో చురుకుగా నిర్వహించారు. కానీ రహదారిపై కంకర పరిచి, తారు వేసి రోడ్డు పనులు నిర్మాణం చేయకుండా అర్థాంతరంగా రోడ్డు పనులు నిలిపివేయడంతో రహదారి ప్రమాదకరంగా మారింది. రహదారి పూర్తిగా కంకర రాళ్లు తేలి ఉండడంతో వాహనదారులు, రహదారి పై వెళ్తూ తరచూ ప్రమాదాలకు గురవుతున్నారని, కంకర రాళ్లు గుచ్చుకొని వాహనాలు పంచర్ అవుతున్నాయని పలువురు ఆరోపిస్తున్నారు. అలాగే పాదచారులు సైతం రహదారిపై వెళ్లాలంటే కంకర రాళ్లు గుచ్చకొని ఇబ్బందులకు గురవుతున్నామని తెలుపుతున్నారు. జాన్ తండా గ్రామంలో సీసీ తో నిర్మించిన ప్రధాన రోడ్డుకు ఇరువైపులా మట్టి పోయకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని తండావాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తారు రోడ్డు నిర్మాణ పనులు అర్థాంతరంగా నిలిచిపోవడంతో జాన్ తండా, దొరోనిగడ్డ తండా, తూర్పు తండా, చింతల తండా, బండమీది తండా వాసులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తు రహదారిపై పరిచిన కంకర స్థానంలో వెంటనే బీటీ రోడ్డు నిర్మించాలని డిమాండ్ చేస్తున్నారు.

ఆలంపల్లి బజారు మృతి బాధాకరం

నవతెలంగాణ-చింతపల్లి

చింతపల్లి మండలం పోలేపల్లి రాంనగర్ గ్రామానికి చెందిన ఆలంపల్లి బజారు అకాల మృతి బాధాకరమని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్‌రెడ్డి అన్నారు. శనివారం పొలెపల్లి రాంనగర్ గ్రామంలో బజారు మృతదేహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి 10 వేల రూపాయల ఆర్థిక సాయం అందించారు. ఆయన వెంట బీఆర్ఎస్ పార్టీ నాయకులు ముద్దం జోగయ్య, ఉప సర్పంచ్ ఈరటి పద్మ శేఖర్,బాదేపల్లి నిరంజన్,కొడిదూటి ముత్యాలు, వెంకటంపేట వెంకటేష్,పిట్టల శాయిలు,ఈరటి చిన్న శేఖర్,పడకంటి బాలరాజు,కొప్పుల యాదయ్య,ఈద రాములు ఎనిమిది అబ్బయ్య,పొలె చంద్రయ్య,ఆరెకంటి చంద్రయ్య,ఆలంపల్లి వెంకటయ్య,గ్రామ శాఖ అధ్యక్షులు పిట్టల రాములు, గ్రామస్తులు తదితరులున్నారు.

జెడ్పీటీసీ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-చింతపల్లి

నల్లగొండ జిల్లా మహిళా శిశు సంక్షేమశాఖ స్టాండింగ్ కమిటీ ఛైర్మన్ చింతపల్లి జడ్పీటిసి కంకణాల ప్రవీణ వెంకట్‌రెడ్డి జన్మదినం సందర్భంగా హైదరాబాద్‌లోని వివేకానంద విద్య వికాస్ అనాథ ఆశ్రమంలో కంకణాల అభిమాని మోగుతాల శంకర్ ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నల్లగొండ జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ స్టాండింగ్ కమిటీ ఛైర్మన్ చింతపల్లి జడ్పీటిసి కంకణాల ప్రవీణ వెంకట్ రెడ్డి హాజరై కేకు కటింగ్ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అనాథ ఆశ్రమంలో పిల్లలకు అన్నదానం చేసి నోట్ బుక్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్‌రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ యూత్ నాయకులు సిమర్ల శ్రీను యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ-మర్రిగూడ

మనస్థాపాన్ని గురై వృద్ధుడు ఆత్మహత్య చేసుకుని మృతి చెందిన సంఘటన శనివారం మర్రిగూడ మండల పరిధిలోని కమ్మగూడ గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కమ్మగూడ గ్రామానికి చెందిన మార్నేని స్టీఫెన్(68) తన భార్య ఆరు సంవత్సరాల క్రితం అనారోగ్యంతో మృతి చెందారు. నాటి నుండి ఆయన ఒంటరిగా జీవిస్తున్నాడు.శుక్రవారం మనస్థాపానికి గురై పత్తి చేను పురుగుల మందు తాగి అపస్మారక స్థితికి చేరుకున్నాడు.గమనించిన ఇరుగు పొరుగువారు చికిత్స నిమిత్తం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ స్టీఫెన్ శనివారం ఉదయం మృతిచెందారు. మృతుడికి ఇద్దరు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు. కుమారుడు ప్రవీణ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై రంగారెడ్డి తెలిపారు.

తల్లిపాల వారోత్సవాలు

నవతెలంగాణు-దేవరకొండ

ప్రపంచ తల్లిపాల వారోత్సవాలను శనివారం స్థానిక ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయం నందు ఘనంగా నిర్వహించారు. గ్రామస్థాయిలో తల్లులకు ముర్రుపా ల ప్రాముఖ్యత ,అనుబంధ ఆహారం, అదనపు ఆహారం, తీసుకోవలసిన జాగ్రత్తల గురించి స్థానిక అంగన్వాడీ టీచర్లకు అవగాహన కల్పించారు . ఈ కార్యక్రమంలో సిడిపిఓ ఖాతిజాబేగం, ఏసీ సిడిపిఓ భాగ్యమ్మ అంగన్వాడి సూపర్వైజర్లు ,తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను బర్తరఫ్ చేయాలి

- డీసీసీ అధ్యక్షులు శంకర్‌నాయక్

నవతెలంగాణ-నాగార్జునసాగర్

ఎమ్మెల్యే భగత్ గిరిజనులపై దురుసుగా మాట్లాడి, నోటికి వచ్చిన బూతు పదాలతో తిట్టి, నా ఇష్టం వచ్చినట్టు చేస్తాను మీరు ఎవర్రా నాకు చెప్పడానికి అని పరుష పదజాలంతో గిరిజన సోదరులను తిట్టడం హేమమైన చర్య అని వెంటనే ఎమ్మెల్యే భగత్‌ను బర్తరఫ్ చేయాలని డీసీసీ అధ్యక్షులు శంకర్ నాయక్ అన్నారు. శనివారం నాగార్జునసాగర్ హిల్ కాలనీలోని జానారెడ్డి నివాసంలో మీడియాతో ఆయన మాట్లాడారు. తండా ప్రజల అభీష్టం మేరకు గ్రామ పంచాయితీ చేయాలని ఎమ్మెల్యే భగత్‌ను అడిగితే మల్లె వానికుంట తండావాసులు అయినా భాస్కర్‌నాయక్, రంజిత్ నాయక్ గిరిజన సోదరులని ఎమ్మెల్యే భగత్ జుట్టు పట్టి బండ బూతులు తిట్టడం మంచిది కాదని బీఆర్ఎస్‌కు పోయే రోజుకు దగ్గర పడ్డాయన్నారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా బంజారా సేవాసంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు భాస్కర్ నాయక్, తిర్మలగిరిసాగర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు కృష్ణ నాయక్, మాటూరు సర్పంచ్ పాండు నాయక్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సెకండ్ ఏఎన్ఎంలను రెగ్యులర్ చేయాలని ధర్నా

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

రాష్ట్రంలో పనిచేస్తున్న రెండోవ ఏఎన్ఎంలను రెగ్యులర్ చేయాలని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో శనివారం డీఎంహెచ్ఓ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి మాట్లాడుతూ గత 16 సంవత్సరాలుగా పనిచేస్తున్న రెండవ ఏఎన్ఎం లను నేటికీ పర్మినెంట్ చేయకపోవడం విచారకరమన్నారు. సమస్యలు పరిష్కరించాలని హైదరాబాద్ ధర్నాకు వెళ్తే పోలీసులు అక్రమంగా నిర్బంధించి అరెస్టు చేయడం సిగ్గుచేటు అని విమర్శించారు. ప్రస్తుతం పని చేస్తున్నా ఏఎన్ఎంలను రెగ్యులర్ చేయాలని దేవేందర్‌రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. సమస్యలను పరిష్కరించకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం డీఎంహెచ్ఓ డాక్టర్ కొండలరావుకు వినతి పత్రం అందజేశారు. ధర్నా వద్దకు వచ్చిన డిఎంహెచ్ఓ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సెకండ్ ఏఎన్ఎంల సంఘం జిల్లా నాయకులు బీ.అరుణ, సరళ, బీ.నాగమణి, వసంత, వీ. ఉమారాణి, జే. లలిత, ఏం. పార్వతి,పి. రత్నకుమారి, కే. శోభారాణి, జీ. పుష్ప, చంద్రకళ, అండమ్మ, గీత, అండాలు, టి. మంజుల, సరిత,కే. సాలమ్మ, ఎండీ. మహబూబ్ అలీ,వి. లెనిన్,ఎస్. కృప, శోబారాని, కే. అండమ్మ, తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-కేతెపల్లి

కేతేపల్లి మండలం గుడివాడ గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు చిత్తలూరి లక్ష్మయ్య అనారోగ్యంతో శనివారం మరణించారు. కుటుంబ సభ్యులను టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, నకిరేకల్ నియోజకవర్గ ఇన్‌చార్జి కొండేటి మల్లయ్య పరామర్శించి రూ.10వేల ఆర్థిక సాయం మాజీ సర్పంచ్ లతీఫ్ చేతులతో లక్ష్మయ్య కుమారులు చిత్తలూరి జానయ్య, వెంకన్నకు అందించారు. అనంతరం చిత్తలూరి లక్ష్మయ్య కుటుంబానికి కొండేటి మల్లయ్య ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు గాజుల ప్రమీల, ప్రభాకర్, గ్రామశాఖ అధ్యక్షుడు రాచకొండ లింగయ్య, నాయకులు ఏపూరి జగన్నాథం, వై నరేష్, చిత్తలూరి నర్సింహ, చిత్తలూరి వెంకన్న, ఎన్నమల్ల నారాయణ, రాచకొండ నాగభూషణం, చిత్తలూరి వెంకన్న, ఆలకుంట్ల నర్సింహ, ఆలకుంట్ల నర్సింహ, ఆలకుంట్ల సైదులు తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థికసాయం

నవతెలంగాణ-తిరుమలగిరి సాగర్

తిరుమలగిరి సాగర్ మండల దిశా రిపోర్టర్ తండ్రి కటికర్ల నరసింహా (85) శుక్రవారం రాత్రి మృతి చెందారు. మండల కేంద్రానికి చెందిన బి ఆర్ ఎస్ మండల నాయకులు పగడాల సైదులు వారి పార్థివదేహాన్ని సందర్శించి నివాళు లర్పించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చి రూ.10వేలు ఆర్థిక సహాయం చేశారు. వారివెంట వారి వెంట జగదీష్, కోటేష్, కొండలు, శీనయ్య , విజయ్ ,పవన్



యాదవ సంఘం మండల అధ్యక్షునిగా ఈశ్వర్ యాదవ్

నవతెలంగాణ-బొమ్మలరామారం

శ్రీ కృష్ణ యాదవ సంఘం నూతన మండల అధ్యక్ష కార్యదర్శులను ఆ సంఘం అధ్యక్షులు పుట్ట వీరేశం యాదవ్ ఆధ్వర్యంలో శనివారం మండల కేంద్రంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికల్లో మండల అధ్యక్షులుగా కూకుట్ల ఈశ్వర్ యాదవ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు, ప్రధాన కార్యదర్శిగా ఐలయ్య యాదవ్, కోశాధికారిగా కొండల్‌యాదవ్, ఉపాధ్యక్షులుగా ప్రవీణ్‌యాదవ్, నర్సింహాయాదవ్‌లను ,యువజన శాఖ అధ్యక్షులుగా అందే మహేష్‌యాదవ్, ప్రధానకార్యదర్శిగా ఐనబోయిన ఉపేందర్‌యాదవ్ ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు ఈశ్వర్‌యాదవ్ మాట్లాడుతూ.. యాదవుల సంక్షేమానికి కృషి చేస్తానని, రాష్ట్రంలో 20 శాతం జనాభా ఉన్న యాదవులకు రాజకీయంలో సరైన వాటాలు ఇవ్వకుండా ఇప్పటివరకు ప్రభుత్వాలు యాదవులను మోసం చేస్తూ వస్తున్నారన్నారు.ఇకపైన ఇలాంటి మోసపూరిత మాటలను యాదవులు నమ్మే పరిస్థితుల్లో లేరన్నారు.సంఘం బలోపేతానికి కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ చీర్ల రాజేశ్వర్‌యాదవ్, జిల్లా ప్రధానకార్యదర్శి సిరబోయిన వెంకటేశంయాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు గుండెబోయిన సురేష్‌యాదవ్, సంయుక్త కార్యదర్శి అవిశెట్టి రమేశ్‌యాదవ్, వెంకటేష్‌యాదవ్, రమేశ్‌యాదవ్, కార్యదర్శి కృష్ణయాదవ్, సుధీర్‌యాదవ్, మహేందర్‌యాదవ్, ప్రవీణ్‌యాదవ్, సాయియాదవ్, యాదవసంఘం సభ్యులు పాల్గొన్నారు.

సమూహ ఆవిర్భావ పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-భువనగిరి

భువనగిరి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో సమూహ కరపత్రం, పోస్టర్‌ను ప్రజా సంఘాల నాయకులు బట్టు రామచంద్రయ్య శనివారం ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్‌టీపీ నాయకులు ఎం.డిఅతహర్, స్టాన్లీ,సురుపంగా శివలింగం, కొడారి వెంకటేష్,ఎన్‌పీఆర్డీ నాయకురాలు కొత్త లలిత, డీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్.భాస్కర్, పి.సత్తయ్య, జైనులాబుద్ధిన్,యూటీఎఫ్ బాధ్యులు సంజీవరెడ్డి, సంగువనిత, మహమూద్, ఎల్లంకి పురుషోత్తంరెడ్డి, గద్దె నర్సింహా, మారయ్య, శ్రీనివాసచారి, ఎస్.మల్లారెడ్డి, షేక్ హమీద్‌పాషా పాల్గొన్నారు.



నిత్యావసర సరుకులు పంపిణీ

బొమ్మలరామారం: మండలంలోని సోలిపేట గ్రామంలో రాబిన్‌హుడ్ ఆర్మీ సంస్థ ఆధ్వర్యంలో శనివారం నిరుపేద కుటుంబాలకు నెలకి సరిపడా నిత్యావసర సరుకులు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆ సంఘం నిర్వాహకులు మారుతిప్రసాద్, సోలిపేట గ్రామంలో సర్పంచ్ పోడూరి నవీన్‌గౌడ్,సంస్థ నిర్వాహకులు ఎంబీచారి,ప్రియాంక, స్వరూప్, మనోజ్ పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి పరామర్శ



ఆలేరుటౌన్: ఆలేరు పురపాలక సంఘంలోని 12వ వార్డుకు చెందిన గరికపాటి సత్యం గురు స్వామి కొన్నిరోజులుగా అనారోగ్యంతో హైదరాబాద్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ శుక్రవారం సాయంత్రం మృతి చెందారు.శనివారం నివాసం వద్ద మృతదేహానికి పురపాలక సంఘం చైర్మెన్ వి.శంకరయ్య పూలమాలలేసి నివాళులర్పించారు .కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్ పి.వెంకటేష్, బీఆర్ఎస్ సభ్యులు జి. రామకృష్ణ,డి. సంపత్, శివమల్లు, జి. భరత్, పి.కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

జీపీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



నవతెలంగాణ-వలిగొండ

రాష్ట్రవ్యాప్తంగా31రోజుల నుండి జరుగుతున్న గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు దాసరి. పాండు డిమాండ్ చేశారు.శనివారం సీఐటీయూ మండల కమిటీ సమావేశం మార్కెట్‌యార్డులో రాధారపుమల్లేశం అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికులు రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె చేస్తుంటే ప్రభుత్వం దున్నపోతు మీద వర్షం పడ్డట్టుగా వ్యవహరిస్తుందని విమర్శించారు.ఈ సమావేశంలో ఆ సంఘం మండలకన్వీనర్ తుర్కపల్లి సురేందర్, సీఐటీయూ మండల నాయకులు కొండె నర్సింహ, చేగూరి నగేశ్, స్వామి, జన్ని. జంగయ్య, రమేష్, అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

భువనగిరిరూరల్ : గ్రామపంచాయతీ కార్మికుల సమ్మెలో భాగంగా ఎంపీడీఓ ఆఫీస్ ముందు బతుకమ్మ ఆడి నిరసన తెలిపారు.సమ్మెకు సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి మాయకృష్ణ మద్దతు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి దయ్యాలనర్సింహ, కేవీపీఎస్ అధ్యక్ష కార్యదర్శులు కృష్ణ, రాజేష్,పీఎన్ఎం జిల్లా కార్యదర్శి ఈర్ల ముత్యాలు, సీపీఐ(ఎం) నాయకులు కొలుపుల వివేకానంద , కార్మికులు, కారోబార్లు శంకర్ స్వామి, ఐలయ్య, అనిత, అండాలు, కార్మికులు పాల్గొన్నారు.

ఆలేరురూరల్: జీపీ కార్మికుల సమ్మెకు జేఏసీ మండల అధ్యక్షుడు గాదెపాక రమేశ్ సంఘీభావం తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కారోబార్లు రామనర్సింహారెడ్డి,ఉప్పలయ్య,ప్రతాప్‌రెడ్డి, ప్రవీణ్ ,మహేష్ ,శివ ,రమేష్ ,జిపి కార్మికులు జాంగిర్, బాబు, యాకూబ్,లక్ష్మి,యాదగిరి,దివ్య తదితరులు పాల్గొన్నారు.



మోత్కూరు: జీవో 51ని రద్దు చేసి గ్రామపంచాయతీల్లో మల్టీపర్పస్ విధానాన్ని తొలగించాలని గ్రామపంచాయతీ కార్మిక సంఘం జిల్లా కార్యవర్గ సభ్యులు సూరారం భాస్కర్ డిమాండ్ చేశారు.జీపీ కార్మికులు సమ్మె కొనసాగింది.ఈ కార్యక్రమంలో నాయకులు మరిపెల్లి కృష్ణ, పి.బంగారు, ధనుంజయ్, అంజయ్య, మల్లేష్, సోమయ్య, బుగ్గమ్మ, ఎల్లమ్మ, సుదర్శన్,శివరాజ్, యాదయ్య, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

రామన్నపేట : గ్రామపంచాయతీ కార్మికులు తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ చేస్తున్న సమ్మె నేటితో 31 వ రోజుకు చేరింది. మండలకేంద్రంలోని సమ్మె శిబిరంలో వంటావార్పు కార్యక్రమంతో నిరసన నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ గొరిగె సోములు, జిల్లా అధ్యక్షులు బందెల భిక్షం, మండలకార్యదర్శి నకిరేకంటి రాము, శుభకోటి శ్రీనివాసాచారి, బాబు, పాలెం స్వామి, ఆవనగంటి మహేష్, దొంతి నర్సింహ, గాదె ఎల్లయ్య, రమేష్, మంచాల రేణుక, కడారి శోభ, వసంత తదితరులు పాల్గొన్నారు.

రాజపేట: మండలంలోని పాముకుంట గ్రామంలో చెత్త ట్రాక్టర్‌ను గ్రామపంచాయతీ కార్మికులు అడ్డుకున్నారు. మా సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు పనులు ఎవరు చేయకూడదని పేర్కొన్నారు. ఇన్ని రోజులుగా సమ్మె చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోకపోవడం శోచనీయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎడ్ల లక్ష్మణ్, నర్సింగరావు, కోయ కనకయ్య, అశోక్,గంధమల్ల రవి, గంధమల్ల ప్రభాకర్, సుంకరసత్తయ్య, చిట్యాల నర్సింహులు, ముడుగుల నర్సమ్మ, సుంకర సుగుణమ్మ, సిరిపంగా చంద్రమ్మ, నర్సమ్మ, ఠాకూర్ కృష్ణబాయ్, పెద్దోళ్ల యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

చేనేత కార్మికులను ప్రభుత్వమే ఆదుకోవాలి



- చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి వెంకటనర్సు

నవతెలంగాణ-మోత్కూరు

నేసిన బట్టలు అమ్ముడుపోక, చేయడానికి పని లేక ఉపాధి కోల్పోతున్న చేనేత కార్మికులను ప్రభుత్వమే ఆదుకోవాలని చేనేత కార్మిక సంఘం యాదాద్రి జిల్లా ప్రధానకార్యదర్శి గుండు వెంకటనర్సు కోరారు. మోత్కూరు మండలం పాలడుగు గ్రామంలో శనివారం చేనేత కార్మికుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టెస్కో ద్వారా ప్రభుత్వం బట్టల కొనుగోళ్లను పూర్తిగా తగ్గించిందని, దీంతో సహకార సంఘాల్లో, మాస్టర్ వీవర్స్ వద్ద నిల్వలు భారీగా పెరిగిపోయాయన్నారు. నిల్వ ఉన్న బట్టలను ప్రభుత్వమే పూర్తిగా కొనుగోలు చేయాలని, కార్మికులకు రోజు కూలీ కనీసం రూ.600 గిట్టుబాటయ్యేలా పనులు కల్పించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని అన్ని రకాల కులాల సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించిన ప్రభుత్వం గత తొమ్మిదేళ్లుగా చేనేత సహకార సంఘాల ఎన్నికలు నిర్వహించడం లేదని, చేనేత సహకార వ్యవస్థను నిర్వీర్యం చేసే కుట్ర చేస్తుందని ఆరోపించారు. నిధులు,విధులు లేని చేనేత కార్పొరేషన్ ఏర్పాటు చేసిందని, చైర్మన్ ను నియమించిందే తప్ప విధి విధానాలు ప్రకటించకపోవడంతో కార్మికులకు ఎలాంటి ఉపయోగం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. చేనేత మగ్గాలపై నేయాల్సిన బట్టలను మర మగ్గాలపై నేస్తున్నా ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని తెలిపారు. నూలు సబ్సిడీ నగదు బదిలీ, చేనేత బీమా వయస్సు 75 ఏళ్లకు పెంపు, చేనేత రుణమాఫీ లాంటి హామీలు నేటికీ నెరవేరలేదన్నారు. కార్మికులకు పథకాల ఆశ చూపిస్తుందే తప్ప ఆ పథకాలు అందడం లేదని, కార్మికులు నేసిన బట్టలను ప్రభుత్వమే కొనుగోలు చేయాలని, కార్మికులకు శాశ్వత ఉపాధిచూపించాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో చేనేత నాయకులు చింతకింది సోమరాజు, జెల్ల గణేష్, వడ్డెపల్లి లక్ష్మణ్, పసునూరి వీరయ్య, జెల్ల శాంతమ్మ, లక్ష్మీ, జెల్ల పల్లవి, వజ్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

న్యాయవిజ్ఞాన సదస్సు



భువనగిరి: జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ, యాదాద్రి భువనగిరి మరియు మహాత్మా జ్యోతిభా పూలే బీసీ వెల్ఫేర్ స్కూల్, అనంతారం సంయుక్త ఆధ్వర్యంలో విద్యార్థులకు బాలలచట్టాలు, హక్కులపై న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి ఇన్‌చార్జి జిల్లా ప్రధాన న్యాయమూర్తి,అధ్యక్షులు, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కె.మారుతి దేవి లైంగిక నేరాల నుండి పిల్లల రక్షణ చట్టం, నార్కోటిక్ డ్రగ్స్,సైకోట్రోపిక్ పదార్థాల చట్టం, నేటి సంఘంలో ఆడపిల్లలు ఎదురుకుంటున్న సమస్యలు, అసాంఘిక శక్తుల నుండి నేటి విద్యా ర్థులు, యువత జాగృతతో ఉండాలని తెలిపారు. భువనగిరి ప్రధాన సీనియర్ సివిల్ జడ్జి మరియు ఇంచార్జి కార్యదర్శి, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కె.మురళి మోహన్ భారత రాజ్యాంగం, న్యాయ సేవ సంస్థ చట్టం, బాలల న్యాయ చట్టం, న్యాయ సహాయం అంశాలపై విద్యార్థులకు వివరించారు. భువనగిరి న్యాయవాదుల సంఘం అధ్యక్షులు నాగారం అంజయ్య,ఏజీపీ కేశవరెడ్డి, డీసీపీఓ సైదులు, భువనగిరి రూరల్ ఎస్ఐ సంతోష్, ట్రాఫిక్ ఎస్ఐ పి.వెంకటేశ్, విద్యా శాఖ కోఆర్డినేటర్ జోసెఫ్, చీఫ్‌లీగల్ ఎయిడ్ కౌన్సిల్ ఎస్.జైపాల్, డిప్యూటీ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ జి.శంకర్ బాలలకు సంబందించిన చట్టాలు, మోటారు వాహనచట్టాలు, ట్రాఫిక్ నిబంధనలు, సైబర్ నేరాలు, నిర్బంధ విద్య, బాల కార్మిక నిషేధము, బాల్య వివాహాల నిషేధము మొదలగు చట్టాలపై వివరించి ఆయా శాఖల ద్వారా ప్రజలకు అందించే సేవలపై అవగాహన కల్పించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి. వెంకటేశ్వర్ రెడ్డి పాఠశాల ఉన్నతి, సాధించిన ప్రగతిని తెలిపారు.ఈ కార్యాక్రమంలో పాఠశాల అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమించండి

నవతెలంగాణ-భువనగిరి

కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా కార్మిక వర్గం ఐక్య ఉద్యమాలకు సిద్ధం కావాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి వెంకటేశం పిలుపునిచ్చారు. శనివారం ఏఐటీయూసీ యాదాద్రి భువనగిరి జిల్లా కౌన్సిల్ సమావేశం రిటైర్డ్ ఉద్యోగుల భవనంలో జిల్లా అధ్యక్షులు గోరేటి రాములు అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులు సమ్మె చేస్తుంటే ప్రభుత్వం స్పందించకపోవడం విచారకరమన్నారు.సీపీఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు మాట్లాడుతూ కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని కార్మికులు తమ హక్కుల కోసం నిరంతరం పోరాటాల ఉద్యమాలు నిర్వహించాలని, కార్మికులు చేసే ఉద్యమానికి పార్టీ వారికి అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి ఇమ్రాన్, నాయకులు గానబోయిన వెంకటేష్, బీరకాయల మల్లేష్, గోపగానిరాజు, ఇంజ హేమలత, సోమన సబితా, సామల భాస్కర్, దాసరి లక్ష్మయ్య, చిలువేరు అంజయ్య, పల్లె శ్రీనివాస్, సిమోన్, పుట్ట రమేష్, ముంతాజ్‌భేగం, వసంత, బుచ్చమ్మ, స్వామి, షరీఫ్, అండాలు పాల్గొన్నారు.

హరితనీలగిరిగా మార్చుకుందాం

- మున్సిపల్ చైర్మెన్ మందడి సైదిరెడ్డి



నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

పర్యావరణాన్ని పరిరక్షించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి పిలుపునిచ్చారు. హరితహారం కార్యక్రమం లో భాగంగా శనివారం 17వ వార్డు ఆర్జాల బావి కాలనీ వాసులకు ఆయన మొక్కలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు రెండు మొక్కలు నాటి వాటిని సంరక్షించుకోనీ హరిత నీలగిరిగా మార్చుకుందామని అన్నారు. హరిత తెలంగాణ లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని దానికోసం ఎన్నో నిధులు కేటాయిస్తుందని అన్నారు . రాబోవు తరాలకు మంచి ఆరోగ్యాన్ని ఇవ్వాలంటే మొక్కలు నాటడమే శరణ్యం అన్నారు . ఈ కార్యక్రమంలో వార్డు ఆఫీసర్ మహేందర్, ఆర్పీ విజయలక్ష్మి, అన్వర్, హనుమంతు, నందు, నాగరాజు, నరేష్, గోపి, కాశయ్య మహేష్, ఉమర్, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

తల్లిపాలే బిడ్డకు శ్రేయస్కరం..

తల్లిపాలే బిడ్డకు అత్యంత శ్రేయస్కరమని ఆరోగ్యకరమని మునిసిపల్ చైర్మన్ సైదిరెడ్డి అన్నారు. తల్లిపాల వారోత్సవాలను పురస్కరించుకొని శనివారం ఆయన 17 వ వార్డు ఆర్జాలబావి అంగన్వాడి కేంద్రంలో తల్లిపాల విశిష్టతపై వివరించారు. చిన్నారులు పౌష్టికారంగా ఉండాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం పౌష్టిక ఆహారం సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. వాటిని సద్వినియోగపరచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బి ఎల్ ఓ ఖుర్షిద్ బేగం, సుగుణ, ఆర్ పి. విజయలక్ష్మి, సిస్టర్ పూలమ్మ, ఆశ వర్కర్ సరిత, గర్భిణులు, మహిళలు పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్ రమేశ్‌కు పరామర్శ

నవతెలంగాణ-చింతపల్లి

చింతపల్లి మండలంలోని కురుమేడు మాజీ సర్పంచ్ నాదిరి రమేష్ గత కొన్ని రోజుల నుండి అనారోగ్యంతో చికిత్స పొందుతున్నాడు. శనివారం అనారోగ్య సమస్యల వల్ల శస్య చికిత్స చేయించుకున్న మాజీ సర్పంచ్ నాది రమేష్‌ను పలువురు జిల్లా నాయకులు పరామర్శించారు. మెరుగైన వైద్యం తీసుకోవాలని తెలిపారు. పరామర్శించిన వారిలో అండేకార్ వెంకటేష్, మాజీ సింగిల్ విండో డైరెక్టర్ ఉప్పు శేఖర్, బిఆర్ఎస్ యువజన నాయకులు గోరటి మహేష్, వికలాంగుల జిల్లా అధ్యక్షుడు జేల్లా నరసింహ గౌడ్, గోరటి వంశీ, పగడాల శివ తదితరులు ఉన్నారు.

మోసం చేసిన వారికి గుణపాఠం చెప్పాలి

నవతెలంగాణ-దేవరకొండ

గత ఎన్నికల్లో నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి ఇస్తాం అని చెప్పి మాట తప్పిన కేసీఆర్, సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తాం అని మోసం చేసిన ప్రధాన మంత్రి నరేంద్రమోదీ ఇద్దరికి వచ్చే ఎన్నికల్లో నిరుద్యోగ యువత తగిన బుద్ధి చెప్పి. కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టాలని యూవజన కాంగ్రెస్ రాష్ట్ర ఇంచార్జి ఖాలీద్ అహ్మద్ అన్నారు. శనివారం దేవరకొండ మండలం గొట్టిముక్కల గ్రామంలో యూవజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఇంటింటికి కాంగ్రెస్ పార్టీ డిక్లరేషన్ కరపత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో యూవజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొర్ర రాంసింగ్ నాయక్, నియోజకవర్గ యూవజన కాంగ్రెస్ అధ్యక్షుడు కిన్నెర హరికృష్ణ, గొట్టిముక్కల సర్పంచ్ కడారి అయ్యన్న యాదవ్, యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రమేష్ నాయక్, మండల నాయకులు ముకురోజు రాజు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులను విస్మరిస్తున్న ప్రభుత్వం

- బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు జనార్దన్‌గౌడ్
- గడియారం సెంటర్‌లో రెండు రోజుల నిరాహార దీక్ష

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులను విస్మరిస్తుందని బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు అయితగోని జనార్ధన్‌గౌడ్ మండిపడ్డారు. బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని క్లాక్ టవర్ సెంటర్‌లో విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని రెండు రోజుల నిరాహార దీక్ష కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈబీసీ, మైనారిటీ విద్యార్థుల గత రెండు సంవత్సరాల ఫీజుల బకాయిలు వెంటనే చెల్లించి, బీసీ సంక్షేమ వసతి గృహాలకు అడ్మిషన్లు ఆన్లైన్ విధానాన్ని ఎత్తివేసి, అందరి విద్యార్థులకు అడ్మిషన్లు కల్పించాలన్నారు. విద్యార్థులకు ఫీజు రియంబర్స్‌మెంట్, మెస్‌చార్జీలు తదితర తదితర సమస్యలు పరిష్కరించాలన్నారు. ఈ దీక్ష కార్యక్రమానికి నల్గొండ మండలం వైస్ ఎంపీపీ జిల్లాపెల్లి పరమేష్ , కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు ఆదిమల్ల శంకర్, తెలుగుదేశం పార్టీ నల్లగొండ నియోజకవర్గ ఇన్చార్జి ఎల్వి. యాదవ్ ,బిజెపి పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహ కార్యదర్శి కన్మంత శ్రీదేవి రెడ్డి, బిజెపి రాష్ట్ర నాయకుడు నాగం వర్షిత్ రెడ్డి, అఖిల భారత యాదవ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు గంగుల వంశీచంద్ యాదవ్యాదవ్, సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కారింగ నరేష్ గౌడ్ ,మునుగోడు నియోజకవర్గ అధ్యక్షుడు మండల యాదగిరి యాదవ్ ,బీసీ విద్యార్థి సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు నిమ్మనగోటి శివకుమార్ జిల్లా నాయకులు కొంపల్లి రామన్న గౌడ్, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు అయితరాజు సిద్దు ,కాంగ్రెస్ యువజన నాయకులు చర్ల పల్లి గౌతమ్, మనీ ,పృధ్వి ,మౌనిక ,మనీషా, లక్ష్మి ,శ్రీదేవి ,సౌందర్య ,బచ్చనబోయిన సాయికుమార్ యాదవ్ ,రమేష్ ఆక మహేష్ ,అబ్బనబోయిన స్వామి, కిరణ్, అంజి ,మహేష్ ,రాజు తదితరులు పాల్గొన్నారు.

ముందస్తు అరెస్టు

నవతెలంగాణ-భువనగిరి

ఎన్ఎస్‌యూఐ, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కమిటి పిలుపు మేరకు గ్రూప్ 2 పరీక్షలను వాయిదా వేయాలనీ డిమాండ్ చేస్తు అసెంబ్లీ ముట్టడి బయలుదేరుతున్న యాదాద్రి భువనగిరి యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బర్రె నరేష్, ఎన్ఎస్‌యూఐ జిల్లా కార్యదర్శి ఎండి మసూద్‌లను శనివారం ముందస్తు అరెస్ట్ చేసి భువనగిరి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.అరెస్టయిన వారిలో బొజ్జ రవితేజ, బుగ్గ రమేష్, బుగ్గ రమేశ్ ఉన్నారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బర్రె రమేష్, ఎన్ఎస్‌యూఐ జిల్లా కార్యదర్శి ఎండి మసూద్ పాల్గొన్నారు.

జీపీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ-మర్రిగూడ



ప్రభుత్వం జీపీ కార్మికుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య డిమాండ్ చేశారు. శనివారం మర్రిగూడ మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్‌లో జీపీ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మెకు ఆయన సంఘీభావం తెలిపి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు నీలకంఠం రాములు, గ్రామపంచాయతీ యూనియన్ మండల అధ్యక్ష కార్యదర్శులు వట్టిపల్లి హనుమంతు, ఊరిపక్క లింగయ్య,మంజుల, రాములు, నరసింహ, ఒంపు ముత్తమ్మ, అమృత, అంజమ్మ, వెంకటయ్య,లక్ష్మీకాంత్, సిల్వర్ వెంకటయ్య, మహేష్, రాజు నాయక్,శీను,బిక్షమయ్య,యాదగిరి, భారతమ్మ, తదితరులు, పాల్గొన్నారు.

చండూరు : మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలని, కనీస వేతనం జి.ఓ నెం. 60 ప్రకారం 19500 నిర్ణయించాలని కేవీపీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి బొట్టు శివకుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం గ్రామపంచాయతీ కార్మికుల 31 రోజు ఒంటి కాలుపై నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బొట్టు శివకుమార్ గ్రామపంచాయతీ కార్మికులు మద్దతు తెలిపి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ మోగుదాల వెంకటేష్, తెలంగాణ గ్రామ పంచాయతి ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ చండూరు అధ్యక్ష, కార్యదర్శులు ఏర్పుల సైదులు, నాంపల్లి శంకర్, మల్లయ్య, దోటి సునిత, ఏడుకొండలు, మరియమ్మ, పరమేష్, వెంకన్న, సైదులు, గడ్డం భిక్షం, దోటి సుజాత, నర్సయ్య, అంజయ్య, పీ.సైదులు లచ్చయ్య చంద్రయ్య, యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరి సాగర్ : మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ముందు 31రోజులుగా నిరావధిక సమ్మె చేస్తున్న గ్రామపంచాయతీ కార్మికులకు కాంగ్రెస్ పార్టీ శనివారం సంపూర్ణమైన మద్దతు పలికింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువ నాయకులు కుందూరు జయవీర్‌రెడ్డి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపిటిసి ఫోరం అధ్యక్షులు పుట్లూరి రాజశేఖర్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు జటావత్ లాలు నాయక్, ప్రధాన కార్యదర్శి కలసాని చంద్రశేఖర్, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు మేరావత్ ముని నాయక్, యూత్ మండల అధ్యక్షులు అనుముల అంజి, ప్రధాన కార్యదర్శి బొమ్ము సాయి తదితరులు పాల్గొన్నారు.

నాంపల్లి : గ్రామపంచాయతీ కార్మికుల రాష్ట్రవ్యాప్త నిరవధిక సమ్మె శనివారం 31 వ రోజు నాంపల్లి మండల కేంద్రంలో కొనసాగింది. ఈ సందర్భంగా ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి సమక్షంలో నూతన తెలంగాణ గ్రామపంచాయతీ ఎంప్లాయిస్, వర్కర్స్ యూనియన్ (సిఐటియు అనుబంధం) మండల కమిటీ నియమించారు. 31 మందిని కమిటీ సభ్యులుగా, 13 మంది కార్యవర్గ సభ్యులుగా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా నాంపల్లి నరేష్, ప్రధాన కార్యదర్శిగా పల్లెటి హరికృష్ణ, ఉపాధ్యక్షులుగా అబ్బన బోయిన వెంకటయ్య, గంటేల రవి, గండు అరుణ, కొమ్ము గణేష్, సహాయ కార్యదర్శిగా గాదపాక మరియమ్మ, మండే శ్రీశైలం, బూసిపాక వెంకటయ్య, తుమ్మలపల్లి జైపాల్ రెడ్డి, బుడిగపాక ఉషయ్య, కోశాధికారిగా వంగూరి యాదగిరి, సోషల్ మీడియా బాధ్యులుగా కాటం స్వామి, మరో 18 మందితో కమిటీ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. భవిష్యత్తులో కార్మికులకు ఏ సమస్యలు వచ్చినా ముందుండి నికరంగా పోరాటం కొనసాగిస్తామని వారు తెలిపారు.

నల్లగొండకలెక్టరేట్ : గ్రామ పంచాయతీలలో పనిచేస్తున్న గ్రామపంచాయతీ కార్మికులకు జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు అమలు చేయాలని, కార్మికుల మెడకు గుదిబండ లాగా మారిన మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని సీఐటీయూ నల్లగొండ మండల కన్వీనర్ పోలే సత్యనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండలంలోని అప్పాజీపేట గ్రామంలో గ్రామ పంచాయతీ కార్మికులతో కలిసి భిక్షాటన చేసి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ సోషల్ మీడియా జిల్లా జిల్లా కార్యదర్శి ఇరిగి ఎల్లేష్, మండల ఉపాధ్యక్షులు పొట్టపంగి సైదులు, సహాయ కార్యదర్శి దున్న అనిల్, కుమార్, పోలే నాగమణి, పోలే భిక్షం, సింగపంగ లింగమ్మ, పోలే సుధాకర్, కాసర్ల భాస్కర్, పోలే భీమయ్య, నాంపల్లి పోశాలు, కాసర్ల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

కేతెపల్లి : గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని టీపీసీసీ మైనార్టీ సెల్ ఆర్గనైజర్ సెక్రెటరీ ఎండీ.యూసఫ్ జానీ డిమాండ్ చేశారు. శనివారం కేతెపల్లిలో గ్రామపంచాయతీ సిబ్బంది ధర్నాకు ఆయన సంఘీభావం తెలిపి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికుల మండల అధ్యక్షుడు ఏడాకుల కోటయ్య, కార్యదర్శి ఆశీర్వాదం, మాందాసు సైదులు, శోభ , కార్మికులు ఉన్నారు.

బిక్షాటన చేస్తూ...

కేతేపల్లి మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ కార్మికుల నిరవధిక సమ్మె శనివారం 31 రోజుకు చేరిన సందర్భంగా భిక్షాటన చేసి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ. కోటయ్య, జీ. ఆశీర్వాదం, ఎం. సైదులు, వీ. లింగయ్య, పీ. భద్రయ్య,టి. సైదులు, పీ.వెంకటాచారి, కృష్ణయ్య, వెంకన్న, జానయ్య, దుర్గయ్య, సైదులు, వెంకటేష్, బాలశౌరి, జ్యోతి, శోభ, నాగమణి, దిలీప్, రమణ, కళ్యాణ్, జానయ్య, సైదులు, పరమేష్, గురువయ్య, తానేష్, ప్రభాకర్, లింగయ్య, చలమంద, వెంకన్న, వెంకటయ్య పాల్గొన్నారు.

మహాసభను జయప్రదం చేయండి

నవతెలంగాణ-మర్రిగూడ

ఆగస్టు చివరి వారంలో హైదరాబాదులో జరిగే మాదిగల విశ్వరూపం మహాసభను విజయవంతం చేయడానికి ఆగస్టు 17 మర్రిగూడ మండల కేంద్రంలో జరిగే జిల్లా మహాసభను జయప్రదం చేయాలని గడ్డిపర్తి జానకి రామయ్య చౌదరి, కందుకూరి సోమన్న మాదిగ, బోడ సునీల్ మాదిగ పిలుపునిచ్చారు. శనివారం మర్రిగూడ మండల కేంద్రంలో జిల్లా తిరుమలేష్ మాదిగ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.ఎస్సీ వర్గీకరణ బిల్లును కేంద్ర ప్రభుత్వం వెంటనే పార్లమెంట్ ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తూ హైదరాబాద్ కేంద్రంగా జరిగే సభలో లక్షలాది మందితో మాదిగ జాతి ప్రభంజనాన్ని చూపెట్టాలన్నారు. ఎస్సీ రిజర్వేషన్లు వర్గీకరణ జనాభా ప్రాతిపదికన కేటాయించకపోవడం వలన విద్యా, ఉద్యోగ, సంక్షేమ, రాజకీయ, రంగాలలో మాదిగలకు అవకాశాలు రావడం లేదని పేర్కొన్నారు.17న జరిగే మర్రిగూడ మండల కేంద్రంలో జరిగే జిల్లా మహాసభకు మాదిగలు వేలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మునుగోడు నియోజకవర్గ ఎంఎస్పి ఇంచార్జ్ కొమిరి స్వామి మాదిగ, పోలేని యాదయ్య మాదిగ, ఇరిగి శ్రీశైలం మాదిగ, మడపు శ్రీనివాస్ మాదిగ,ఎమ్మార్పీఎస్ మర్రిగూడ మండల అధ్యక్షులు గ్యార శ్రీనివాస్ మాదిగ,రమేష్ మాదిగ,రవి మాదిగ, వడ్డే రంజిత్ మాదిగ, మహేష్, అనిల్, బన్నీ, శివ తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగ భృతి అమలులో ప్రభుత్వం విఫలం

నవతెలంగాణ-మోత్కూరు

ప్రభుత్వం గత ఎన్నికల్లో నిరుద్యోగులకు అమలు చేస్తామని ఇచ్చిన నిరుద్యోగ భృతి అమలులో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు మందుల సురేష్ విమర్శించారు. నిరుద్యోగ భృతి అమలు కోసం యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో చేపట్టిన చలో అసెంబ్లీ ముట్టడికి వెళ్లకుండా శనివారం మోత్కూరులో యూత్ కాంగ్రెస్ నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతను ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని, రాష్ట్రంలోని ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయకుండా నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వ ఉద్యోగాలను పూర్తిగా భర్తీ చేయాలని, నిరుద్యోగ భృతి ఇవ్వాలని డిమాండ్ చేశారు.అరెస్టయిన వారిలో మండల నాయకులు గుండు శ్రీను ఉన్నారు.

సెకండ్ ఏఎన్ఎంలను పర్మినెంట్ చేయాలి

నవతెలంగాణ-అడ్డగూడూరు

డీఎంహెచ్ ఓ కార్యాలయం ముట్టడికి వెళుతున్న ఏఎన్ఎంలను పోలీసులు అడ్డుకోవడాన్ని నిరసిస్తూ శనివారం అడ్డగూడూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం అడ్డగూడూర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ప్రవీణ్ కుమార్‌కు వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో అడ్డగూడూరు పీహెచ్‌సీ యూనియన్ లీడర్ వెంకటరమణ, మరియారాణి, జి.లలితకుమారి, విజయ, రమ, గీత పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరికలు

నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్

చౌటుప్పల్ మండలం చిన్న కొండూరు గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్‌కు ఆకర్షితులై ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చలమల్ల కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో చేరారు.కాంగ్రెస్‌లో చేరిన వారిలో గోపనగోని శ్రీశైలం, నీల కొండల్, బొక్క కృష్ణారెడ్డి, బుడ్డ శంకర్, ఎస్.కె సాదిక్ , ఎలుకరాజు వెంకటేష్ ఉన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ చిన్న కొండూరు గ్రామశాఖ అధ్యక్షులు తీగుళ్ల చంద్రయ్య, మండల ప్రధానకార్యదర్శి దోర్నాల శ్రీనివాస్‌నేత, బ్లాక్ కాంగ్రెస్ మండల ప్రచారకార్యదర్శి బక్కనర్సింహ, చిన్న కొండూరు గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి బక్క ప్రదీప్, మేకలరాజు, తీగుళ్ల నర్సింహ, తదితరులు పాల్గొన్నారు

ఫార్మాకంపెనీ రద్దు చేసేంతవరకు పోరాటం

నవతెలంగాణ-మునుగోడు

మునుగోడు మండలంలోని కిష్టాపురం గ్రామంలో నిర్మించే ఫార్మా కంపెనీ అనుమతులు రద్దు చేసేంతవరకు పోరాటం చేస్తామని సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం అన్నారు. శనివారం 107వ రోజు రిలే నిరాహార దీక్షలో ఆయన పాల్గొని మాట్లాడారు. పచ్చని పంటలు పండే మునుగోడు నియోజకవర్గంలో ఫార్మా కంపెనీలకు అనుమతులు మంజూరు చేయడంతో నియోజవర్గంలోని ప్రజలు అనారోగ్య బారిన పడే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో చండూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్, మాజీ జెడ్పీటీసీ జాజుల అంజయ్య, ఫార్మా వ్యతిరేక కమిటీ అధ్యక్షులు, కిష్టాపురం ఎంపీటీసీ భీమనపల్లి సైదులు, సర్పంచ్‌లు నందిపాటి రాధా రమేష్, మిర్యాల వెంకన్న, సర్పంచ్ యాదవరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు మాధగోని అంజయ్య, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.